వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 18, మార్చి 2025 | 16 పేజీలు



## “పది” పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# మన్యంలో మాయగాళ్లకు కటకటాల బాట తప్పదా..

ఆర్గనైజర్ల ఆగడాలపై ఆర్డీఓ ఆగ్రహం...

ఏజెన్సీ చట్టాలను సాకుగా చూపిస్తున్న జివర్తి టీం పై ఆర్డీవో మండిపాటు...

రైతుల నష్టపరిహారం అందించే దిశగా అడుగులు..

అనారోగ్యంతో కుదేలైనా రైతులకు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని రైతు ప్రతినిధులు డిమాండ్...







ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త : గడచిన కొన్ని రోజులుగా ములుగు జిల్లా వాజేడు,వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల పరిధిలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి ఆర్థికంగా నష్టపోయిన రైతుల పక్షాన ఆదివాసి నవనర్మాణ సేన అలుపెరగని పోరు సాగిస్తున్న విషయం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితమే. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సైతం వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలలో అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న విదేశీ కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి దందాపై ఆరా తీశారు.తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి సైతం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి ఇక్కడ జరుగుతున్న దందాపై కన్నెర్ర చేసి హైదరాబాద్ హాకా భవన్లో పెట్టిన పాత్రికేయ సమావేశం విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీ ప్రతినిధులు గుండెల్లో గుబులు పుట్టించాయి.

2 లో..



2లో..

## నీటితో నిండిన రైల్వేమోరి

అక్రమానికి గురైన బంధంచెరువు కాలువ

ప్రమాధపు అంచున రైల్వేలైన్

పట్టించుకోని సంబదిత అధికారులు

**మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో రోజురోజుకు భూ ఆక్రమణలు పెరుగుతూనే ఉన్నాయి. జిల్లాకేంద్రంలోని బంధంచెరువు నిండినప్పుడు అట్టి నీరు మత్తడిపై కాలువ నుండి రైల్వేలైన్ కింద మోరీల నుండి వెళ్లేది. భూ అక్రమార్కులు అట్టి కాలువాను ఆక్రమించుకోవడం ద్వారా మత్తడి నిండినప్పుడు అట్టి నీరు బయటకు వెళ్లే క్రమంలో రైల్వే లైన్ కర్వ్ నెంబర్ 211యుపి కె.ఎం 437/33 టూ 438/11 సమీపంలో ఏర్పాటు చేసిన మోరీల్లో ఆగి నెలల తరబడి నీరు అలాగే ఉండడం జరుగుతుంది. అట్టి నీరు ఉండడం వల్ల రైల్వేలైన్‌కు ముప్పు పొంచిఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇది ఇలాగే ఉంటే రైల్వేలైన్ దెబ్బతినే ప్రమాదం..



45వేల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్ట్

కళకళలాడనున్న ప్రాజెక్టు పరిధిలోని చెరువులు

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజలు

## వేగంగా కొనసాగుతున్న చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులు..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బీరసాగర్ వద్ద చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టును 2007వ సంవత్సరంలో మొదలుపెట్టారు. 50071.57 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వం అనుమతులను మంజూరు చేసింది. ఇప్పటివరకు దాదాపుగా 75!! పనులను పూర్తి అయ్యాయి. మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్, కాటారం, మహా ముత్తారం, మలహర్ మండలాలలోని 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.



2 లో..

# మన్యంలో మాయగాల్లకు కటకటాల బాట తప్పదా...




మొదటిపేజీ తరువాయి

ఏజెన్సీలో రైతన్నల పోరాటంతో ఎట్టకేలకు



బహుళ జాతి విత్తన కంపెనీలు దిగొచ్చాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ విచారణ మరింత వేగవంతం చేశారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధించిన మొదటి విడతగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల యొక్క రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, రైతు ప్రతినిధులు హాజరయ్యారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తో కలసి ఆర్డిఓ వెంకటేష్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.

**జివర్తి టీం పై ఆర్డీవో మండిపాటు...**

ఏజెన్సీ చట్టాలను కాలరాస్తు గడచిన కొన్ని సంవత్సరాలు ఆర్థిక నేరానికి పాల్పడుతున్న జివర్తికి ఆర్గనైజర్ల సమావేశంలో భంగపాటు తప్పలేదు. గడచిన కొన్ని సంవత్సరాలు అమాయక ఆదివాసీలను రాచి రంపాన పెడుతూ, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, వెట్టి చాకిరి చేయించుకుని కూడా పెట్టిన కోట్లు తన అహంకారానికి ప్రతిరూపంగా నిలుస్తున్నాయి. తన స్థాయి మరచి సోయి లేక అడ్డగోలుగా మాట్లాడుతున్న వైనం నవ్వుల పాలు చేసింది. రైతులు, విత్తనోత్పత్తి కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లతో జరుగుతున్న సమావేశం మధ్యలో కలుగజేసుకున్న జివర్తి పై ఈ క్రమంలో ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నష్టపరిహారం చెల్లించడానికి బహుళ జాతి కంపెనీలు సుముఖం...**

విదేశీ బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ఈ సమావేశంలో కంపెనీలు సింజంట, బేయర్ కంపెనీ దిగుబడి వ్యత్యాసంకి మొత్తము నష్టపరిహారం ఇవ్వడానికి సూత్రపాయంగా అంగీకరించారు. దిగుబడి వ్యత్యాసమే కాకుండా అధిక పెట్టుబడితో నష్టపోయి, అనారోగ్యం పాలై ఆర్థికంగా కుదేలైనా రైతులకు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని రైతు ప్రతినిధులు కోరారు. ఈ నివేదికని ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని నష్టపరిహారము నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# నీటితో నిండిన రైల్వేమోరి



మొదటిపేజీ తరువాయి

ఉందని భారీ నష్టం జరుగకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఈ రైలు మార్గం నుండి దాదాపుగా నిత్యం విజయవాడ వైపు 60, సికింద్రాబాద్ వైపు 60రైళ్లు ప్రయాణిస్తున్నాయని రైల్వేశాఖ అధికారులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల ప్రక్కన ఉన్న దరులు కూలిపోయే ప్రమాదం ఉందని దాంతో పట్టాలు సైతం కిందకు వంగుతాయని పలువురు అంటున్నారు. దీనంతటికి భూ అక్రమార్కులే ప్రధాన కారణమని పలువురు చర్చించుకుంటున్నారు.

**రైల్వే జెఈ సైద వివరణ:**

రైల్వే లైన్ కింద నీరు ఎక్కువకాలం నిలిచి ఉండడం వల్ల రైల్వేలైన్ దెబ్బతినే ప్రమాధం ఉందని తెలిపారు.

# వేగంగా కొనసాగుతున్న చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులు..

మొదటిపేజీ తరువాయి

0.5 టిఎంసిల తాగునీరు కూడా అందించనున్నారు. మొదటి పంప్ హౌస్ ను బీరసాగర్ వద్ద ఏర్పాటు చేశారు. రెండవ పంప్ హౌస్ ను కాటారం సమీపంలో ఏర్పాటు చేశారు. మొదటి పంప్ హౌస్ నుండి 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోతలకు ఉపయోగించనున్నారు. ఎర్ర చెరువు, మందరం చెరువుల సామర్థ్యాన్ని పెంచుతున్నారు. రుద్రారం చెరువు గండిని ఇప్పటికే పూడ్చి సామర్థ్యాన్ని పెంచారు. ప్రభుత్వం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రైతులకు నిరందించే విధంగా పనులను వేగవంతం చేస్తుంది. ప్రాజెక్టు పూర్తయితే చెరువులన్నీ నీటితో కళకళలాడనున్నాయి. దీంతో నియోజకవర్గ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







# అక్రమ మద్యం కేసులో ఐదుగురు అరెస్ట్...

**పరారిలో మరొక వ్యక్తి మహబూబ్ పాషా**

**మహాముత్తారం తహసీల్దార్ ఎదుట బైండోవర్**

**మహాముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త**



ఈనెల 11న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలోని మహాముత్తారం మండలంలోని కనుకునూరు, సింగంపల్లి, నర్సింగాపూర్, మహాముత్తారం గ్రామాలలో సుంకం చెల్లించని మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో పై గ్రామాలలో దాడులు చేయడం జరిగిందని కాటారం ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడులలో కనుకునూరు గ్రామ నివాసి అయినా ఏ1గా బొచ్చు అనసూర్య అనే మహిళా ఇంటిలో సోదాలు నిర్వహించగా కొన్ని సుంకం చెల్లించని మద్యం మరియు అక్రమ మద్యంను స్వాధీనం చేసుకుని, తదుపరి ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారించగ సింగంపల్లి గ్రామంలో ఏ 2గా శ్రీరామ్ ప్రేమ్ కుమార్ మరియు నర్సింగాపూర్ గ్రామంలోని ఏ 3గా గాదె సారయ్య అనే వ్యక్తులు తనకు సరఫరా చేస్తున్నారని తెలిపినట్లు వెల్లడించారు. తదుపరి ఆ మహిళా సమాచారం మేరకు సింగంపల్లి గ్రామంలో శ్రీరామ్ ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి ఇంటిలో సోదాలు చేయగా అందులో కొన్ని అక్రమ మద్యం లభించగా స్వాధీనం చేసుకొని అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను నర్సింగాపూర్ గ్రామ నివాసి అయినా ఏ 4గా సంధి సుధాకర్ మరియు మహాముత్తారం గ్రామ నివాసి అయినా ఏ 5గా మారగోని బాపు తనకు మద్యంను సరఫరా చేస్తున్నారని తెలిపినట్లు పేర్కొన్నారు. తదుపరి గాదె సారయ్య, సంధి సుధాకర్ మరియు మారగోని బాపును అదుపులోకి తీసుకొని విచారించిగా వారు ఏ6గా ఎండీ. మహబూబ్ పాషా, మహాముత్తారం అనే వ్యక్తి తనకి ఈ సుంకం చెల్లించని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మధ్యాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపినట్లు వివరించారు. తదుపరి మహాముత్తారం గ్రామ నివాసి అయినా మహమ్మద్ పాషా కోసం వెతగగా అతను పరారిలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో స్వాధీనపరుచుకున్న సుంకం చెల్లించని మద్యం 9.375 లీటర్ల మద్యం మరియు 26.96 లీటర్ల అక్రమ మద్యం మరియు 22.1 లీటర్ల బీర్ సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులు నేరానికి పాల్పడగా ఐదుగురిని అరెస్టు చేయడం జరిగిందని, ఆరవ నిందితుడైన ఎండీ. మహబూబ్ పాషాను అరెస్ట్ కు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కేసు తదుపరి విచారణలో ఉన్నదని తెలియజేశారు. కాటారం ఎక్సైజ్ అధికారి బి. కిష్టయ్య తో పాటు సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.

# అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

**జాతీయ బిసి సంఘం ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య**

**మల్హార్ రావు, మార్చి 17, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరిసమ్మయ్య మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన 75సంవత్సరాలు నుండి ఇప్పటివరకు బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదు స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42 శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గానికి బీసీ బిల్లు ప్రవేశపెట్టిన పొన్నం ప్రభాకర్ ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్. ఐటి శాఖ మంత్రివర్యులు డి శ్రీధర్ బాబు పార్టీల ప్రజాప్రతినిధులకు బీసీ బిల్లుకు బీసీ సంఘాలు పోరాటం చేసినబీసీ సంఘాలు అన్నిటికీ సహకరించిన మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# యువత కోసం నేడు అసెంబ్లీలో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం..

**జిల్లా చైర్మన్ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం దండు రమేష్**

**మల్హార్ రావు, మార్చి 17, ప్రభాతవా**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా ప్రస్తుత ఐటీ పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీల్లో ఒకటైన నిరుద్యోగ యువకులకు చేయూత అంశంలో సోమవారం తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించడం జరిగింది. రాజీవ్ యువవికాశం పథకం క్రింద..1).3 లక్షలతో నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పన, 2). మూడు క్యాటగిల్లో లబ్ధిదారులకు రుణాలు3). ఐదు లక్షల మంది లబ్ధి పొందేలా.. 6 వేల కోట్లకు పైగా నిధులు..నేడే అప్లికేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, ఐటీ పరి శ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గత పదేళ్ల పాలలో నిరుద్యోగ యువకులకు లోన్లు ఇవ్వక యువశక్తి నిర్వీరులమైన సంఘటనలు అనేకం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలోఈ రోజు రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించిన సందర్బంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం కుజయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం పక్షాన దండు రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ఓ మహిళదారుణ హత్య?!!

**కాటాపురం శివారులో దుర్ఘటన**

**ఉరివేసుకున్నట్లుగ చిత్రఖకరన**

**ఏడాది కిందటే బెస**

**్తగుంపును వదిలివేసి,**

**కాటాపురం శివారు ఓఇంట్లో**

**కిరాయికి ఉండె,**

**కూలినాలి చేసి పొట్టపోసుకునె**

**కొట్టిచంపినట్లుగ మహిళా ఓంటిపై**

**గాయాలు**

**సంఘటన స్థలాన్ని**

**సందర్సించిన పోలీసులు**



*తాడ్వాయి(ప్రభాతవార్త(మార్చి)17)*

మండలంలోని కాటాపురం శివారు గుంపు ఓమహిళను దారుణంగా హత్యచేసిన సంఘటన అందరిని కలచివేసింది,వివరాల్లోకి వెల్లితె బెస్తగుంపులో ఉంటున్న కొంకతి ఈశ్వరి ఏడాది కిందటే అక్కడినుంచి కాటాపురం శివారుకి మకాం మార్చెను. తిమ్మంపెటకు చెందిన ఓయువకుడిని వివాహం చేసుకుని రెండెండ్లకే వదిలివేసెను. పదమూడేండ్ల కూమారునితొ ఉంటు, కూలినాలి చేసి పొట్టపోసుకునెను.ఉన్నట్టుండి.సోమవారం సాయంత్రం శవమైకనిపించిందని శివారు గుంపుప్రజలు అంటున్నారు. మృతురాలు సోదరి, సోదరుడు మృతదేహంపై పడిరోదింప సాగారు.మహిళను దారుణంగ కొట్టి చంపారా,,? మహిళను దారుణంగా కొట్టుచంపారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి .అంతేకాకుండా మహిళ వీపువెనుక తీవ్రంగా కొట్టినట్లు గాయాలు ఉన్నట్లు చూసినవాళ్లు అంటున్నారు.అంతెకాకుండా దారుణంగా హత్యచేసి ఏమితెలియనట్లు చీకటిగ ఉన్నవెనుక గదిలో ఒబడితెకు చీరెతొ చుట్టి, తాడును మెడకు చుట్టి బడితెకు ఉరివేసుకున్నట్లు తగిలించి ఉంది. అంతె కాకుండా మహిళ మృతిచెందిన ఇంటి దగ్గరగా ఉన్న మరొక ఇంటిగల వ్యక్తి ఆ ఉరిని తీసికిందపెట్టినట్లు చేసినట్లు తెల్సింది, చుట్టుపక్కల ఇండ్లలోని వాళ్లు అంటున్నారు. మహిళహత్యలో ముగ్గరు వక్తుల పాత్ర ఉన్నట్లు అనుమానాలు వస్తున్నాయి. పరిచయం ప్రేమగ మారి అక్రమ సంబందమె హత్యకు దారి తీసిందనె అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఉరివేసుకున్నట్లు ఉన్న మృతురాలును మరొక వ్యక్తి విప్పడం పై సందేహాలు వస్తున్నాయి. సంఘటన స్థలాన్నిపోలీసులు సందర్సన,,!! కాటాపురం శివారులొ మహిళ హత్యగావించ బడినప్రదేశాన్ని పోలీసులు సందర్సించారు. మహిళ ఒంటిపై గాయాలు ఉన్నట్లు బందువులు సోదరి,సోదరుడు బెస్తగుంపు వాళ్లు అనుకుంటుండగ పోలీసులు గమనించినట్లు తెల్సింది. ఏది ఏమైనప్పుటికి మహిళను దారుణంగా హత్యచేసి హతమార్చడం వెనుక గల సూత్రదారులను పోలీసులు పట్టుకునె పనిలొపడ్డారు.




## సర్వేంద్రియానం నయనం ప్రధానం

**-వైద్యాధికారి స్వర్ణలత**

*నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త*



ప్రతి వ్యక్తి సరేంద్రియాలలో నయనం ప్రధానమని వైద్యాధికారి స్వర్ణలత పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ఆర్‌బిఎస్‌కే మొబైల్ కంటి వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రత్యేక అధికారి సునీత అధ్యక్షతన నిర్వహించారు.వైద్యాధికారి స్వర్ణలత బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు పుష్టికరమైన ఆహారం తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తరచూ భుజించి కళ్ళ సమస్యలను నివారించకోవాలని ఆమె స్వసించారు.ప్రతి మనిషికి అవయవాలలో కళ్ళే ప్రధానమని ఆ కళ్ళకు ఎలాంటి రుగ్మతలు రాకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు.కంటి సమస్య వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తగు వైద్యం చేయించుకోవాలన్నారు. సంబంధిత వైద్య సిబ్బంది భవిత స్మిత, జులేక, జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా అనురాధ బాధ్యతల స్వీకరణ

*నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల విద్యాశాఖ అధికారిగా మేరుగుల అనురాధ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధను పూర్తిస్థాయి అదనపు బాధ్యతలతో మండల విద్యాశాఖకారిగా నియమిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యా డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.పాఠశాల విద్యా డైరెక్టర్,ఆర్‌జెడి వరంగల్ విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు సోమవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో అనురాధ బాధ్యతలు చేపట్టారు.ఎంఈఓ కార్యాలయ సిబ్బంది,పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓకు అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాల ప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తానని ఎంఈఓ అనురాధ తెలిపారు.

## బీరెల్లికామారంలో రోడ్డు ప్రమాదం

**కారు,,బైకు డికొన్నదుర్ఘటన,**

**నుజ్జైన కారు,**

**ఇద్దరికిగాయలు ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స**

*తాడ్వాయి(ప్రభాతవార్త(మార్చి)17 )*

మండలంలోని బీరెల్లికామారంలో రోడ్డుప్రమాదం సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రయణికులు తెలిపిన విషయం ప్రకారం మంగపేట మండలం మల్లూరు పక్క ఊరి నుంచి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మహిళలు ఇద్దరు మగవారు వరంగల్ వెల్లెందుకు కారులో బయలుదేరారు. తాడ్వాయిమండలం కాటాపురం లోని అబుపుల్లయ్య ఇంట్లో వివాహ శుభకార్యం కు మల్లూరు నుంచి ఇద్దరు యువకులు బైకుపై బయలుదేరారు. కాటాపురం వచ్చిబైకుపై తిరిగి బీరెల్లి కామారంనుంచి వెల్లుతున్నారు. కామారం మూలమలుపు వద్దకురాగానె కారు,బైకు ఎదురెదురుగా వచ్చిడికొన్నాయి. కారుముందుబాగం నుజ్జు,నజ్జైంది. బైకుపై ఉన్న ఇద్దరికి కాలు, కుడిభుజానికి బాగా గాయపడ్డారు. రోడ్డుపై వెల్లుతున్న ప్రయణికులు గాయపడిన ఇద్దరిని కాటాపురంలోని ప్రవేటు ఆసుపత్రిలో చికిత్సచేయించారు. గాయపడిన ఆ ఇద్దరికి పూర్తివైద్యం చేపిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

**-గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయ్యాలి**

*దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల కేంద్రం ప్రభుత్వం ఆసుపత్రిలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే రవాణా సౌకర్యం, ఉచిత వైద్యం, మందులు పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ వేసవి కాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.గ్రామాల్లో ఇబ్బంది గర్భిణీ స్త్రీలకు అవగహన కల్పించాలన్నారు.గ్రామీణాప్రాంత ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఓ సలోమి, హెచ్‌ఈఓ సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, ఏఎన్‌ఎంలు కత్తి సరస్వతి, రజిత, ప్రభావతి, సునీత, బుజ్జమ్మ,సరిత, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహమాన్, ఆశా కార్యకర్తలు నిర్మల, రజిత, సునీత, రాధిక, కోట శారద,సంగి విజయ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

*చిట్యాల, మార్చి 17 ప్రభాతవార్త :*

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మేకల చ ందు ( 23) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేకల చందు మధ్యలో చదువు మానేసి వ్యవసాయ పనులకు వెళుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈనెల 11న తండ్రి మందలించడంతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం కు తరలించ గా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి తండ్రి మేకల కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## పోక్సో కేసులో ఇద్దరికి సంవత్సరం జైలు శిక్ష

*గణపురం మార్చి 17 ప్రభాతవార్త*

ఫోక్సో కేసులో ఇద్దరికి ఒక సంవత్సరం జైలు శిక్ష జరిమానాను భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి విధించారు. కేసు వివరాల్లోకి వెళితేమండలంలోని దుబ్బపెల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన మోతె రవిందర్ అను వ్యక్తి 2020 లో వెంట వడుతూ వేదిస్తుండగా సదరు మైనర్ బాలిక ఈ విషయం తన తల్లిదండ్రులకు చెప్పగా పెద్ద మనుష్యుల వద్దకు పిలిచినా నిందితుడు రాకుండా తన బార్య మోతె సునీత మైనర్ బాలికను ఆమె తల్లిదండ్రులను భూతులు తిట్టి కొట్టగా మైనర్ బాలిక తండ్రి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆ సమయంలో ఎస్ హెచ్ ఓ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ ప్రబాకర్ పోక్సోకేసు నమోదు చేశారు అప్పటి ఎస్సై సత్యనారాయణ రాజు నిందితులపై సరైన సాక్షాదారాలలో కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశారు ఈ కేసులో ఫోక్సో కోర్టు స్పెషల్ . పిపి విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించారు. ప్రస్తుత సిఐ డి మల్లేష్, ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న కోర్టు కానిస్టేబుల్ స్వేత లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా నిందితులు ఇద్దరిపై నేరం రుజువయింది భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు ఇద్దరికి ఒక సంవత్సరం జైలు శిక్షను మోతె రవిందర్ కు రూ.4500 మోతె సునీతకు రూ 1500 జరిమానా విధించారు.

## పలిమెల పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్..

**మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు**

**పలిమెల ఎస్సై జంగిలి రమేష్**

*మహాదేవపూర్ (పలిమెల), మార్చి 17, ప్రభాతవార్త*

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా సోమవారం రోజున పలిమెల మండలంలోని బురుగుగూడెం గ్రామంను పలిమెల ఎస్సై జంగిలి రమేష్ సందర్శించారు. .ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై జె. రమేష్ మాట్లాడుతూ.. కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని, కొత్త వారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. అలాగే మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం, ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్య నేరం అని, వాటికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలోకి కొత్త వారు ఎవరైనా వస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలని తెలిపారు. గుడుంబాకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దని, గుడుంబా అమ్మిన, తయారు చేసిన, సరఫరా చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ఈ విషయం లో ఎవరిని ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై జె.రమేష్ తో పాటు సివిల్ మరియు టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.




# దూర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు, చుట్టూ పక్కల వారికీ సమాచారం ఇవ్వాలి

## కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాటారం, మార్చి 17, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న బోల్లు రమేష్ ప్లాస్టిక్ సమాను వ్యాపారం చేసుకుంటున్నారు. గత వారం తిరుపతి దర్శనం కోసం వెళ్లినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణం తరువాత ఇంటికి చేరుకున్నారని, ఇంటి తలుపులు తీసి లోపలికి వెళ్లే సరికి ఇంటి వెనుకాల డోర్ పగలకొట్టి దొంగలు ప్రవేశించి బీరువా డోర్ పగలకొట్టి విలువైన వస్తువులు, బంగారు ఆభరణలు, నగదు దొంగలిచ్చారని బాధితుడు తెలిపారు...విషయం తెలుసుకొన్న కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు...మాజీ ఎంపిపితో పాటు ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, ఉమ్మగాని రవి, గడ్డం కొమురయ్య, మారుపాక రాజు, బీరెల్లి మహేష్, ఉన్నారు.

# కాటారం లో ప్రారంభమైన ప్రజావాణి

## మొత్తం 7దరఖాస్థులను స్వీకరించిన తహసీల్దార్ నాగరాజు

కాటారం, మార్చి 17, ప్రభాతవార్త



కాటారం తహసీల్దార్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్థులను ప్రజల నుండి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 7దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహసీల్దార్ ఎ. నాగరాజు తెలిపారు. అందులో నాలుగు దరఖాస్తులు రెవెన్యూ కు, రెండు ధరఖాస్థులు ఇరిగేషన్, ఒకటి పంచాయతీ రాజ్ శాఖకు చెందినవని తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## నాయబ్ తహసీల్దార్ క్రిష్ణ

## మహాదేవపూర్ లో ప్రజావాణి ప్రారంభం

## హాజరైన ఆయా శాఖల అధికారులు

మహాదేవపూర్, మార్చి 17, ప్రభాతవార్త




ప్రజావాణి కార్యక్రమాన్ని మహాదేవపూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహాదేవపూర్ నాయబ్ తహసీల్దార్ క్రిష్ణ తెలిపారు. సోమవారం మహాదేవపూర్ మండలకేంద్రంలో ని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యకు సంబందించిన ఒకే దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో నాయబ్ తహసీల్దార్ క్రిష్ణ , మెడికల్ ఆఫీసర్ సుష్మిత, అగ్రికల్చర్ అధికారి సుప్రజ్యోతి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈఈ నరేష్, ఎంపీవో ప్రసాద్ , ఏపీఎం రవీందర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమా దేవి, ట్రాన్స్ కో ఏఈ శ్రీకాంత్ , మరియు కార్యాలయ సిబ్బంది మరియు రైతులు హాజరు అయినట్లు తెలిపారు.

# నిమ్మరసం ఇచ్చి ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష విరమణ

మహాదేవపూర్, మార్చి 17, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలో గత ఏడు రోజుల నుండి ప్రభుత్వం వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలని ఆమోదింప చేసిన తర్వాతనే నియామకాలని విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసన కార్యక్రమాలు ఏడు రోజులు గడచిన తరుణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగకు మాజీ సమితి అధ్యక్షుడు ప్రేమానందం మరియు మైనార్టీ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్షని విరమింపజేశారు. గత ఏడు రోజుల నుండి చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోమాస ప్రేమానందం మాట్లాడుతూ.. మాదిగలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఈరోజు వారి పోరాటం సమాజానికి స్ఫూర్తి దాయకమని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మండల కేంద్రంలో నిర్విరామంగా గత ఏడు రోజుల నుండి ఎండలో దీక్ష చేయడం చాలాగోప్ప స్ఫూర్తి అన్నారు. మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తి



నే వీళ్ళ యొక్క ఉద్యమం అని ఈరోజు వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. మాదిగలకు ఎమ్మార్పీఎస్ శ్రేణులకు మా సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని వారి పక్షాన ఏ పిలుపునిచ్చిన మేము వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ పేరుతో మోసం చేస్తుందని వర్గీకరణ అయ్యేదాకా నియామకాలు ఆపకుండా ఒక్కొక్కటిగా ఉద్యోగుల ఫలితాలు విడుదల చేస్తూ మాదిగలను మోసం చేసిందన్నారు. మా పోరాటం దీక్షలతో కాకుండా మరో రూపకమైన మందకృష్ణ మాదిగ పిలుపునిస్తే తూచా తప్పకుండా బలమైన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మేము పని చేస్తామని ఇప్పటికైనా మాదిగలకు మంత్రి స్థానంలో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, బెల్లంపల్లి మల్లేష్, చకినారపు చందు, లింగాల కోటయ్య, లింగాల సుశాంత్, లింగాల సాగర్, బెల్లంపల్లి జాషువా, చింతకుంట్ల రాము, లింగాల నవీన్, చింతకుంట్ల సాయి, బొల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

## అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా

## రూ.2 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మహాముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మహాముత్తారం మండ్నలలోని వజినేపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ కి రూ. 2,00,000ల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించినట్లు సోమవారం తెలిపారు. మంథని నియోజకవర్గం మహాముత్తారం మండ్నలలోని వజినేపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసువత్రిలో చికిత్స పొందుతు వైద్య సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..కి తెలుపగా వెంటనే సీఎంఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమ్మిత్త వీరికి రూ. 2 లక్షల ఎల్ ఓసి ని మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించి ..మంత్రి ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగిందని తెలిపారు. ఒండు లక్షల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

మహాముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలోని పదవతరగతి పరీక్షకేంద్రాన్ని మహాముత్తారం తహసీల్దార్ దండు శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని రకాల మోళిక వసతులను కల్పించాలని అదేవిధంగా మాస్ కాపీంగ్ జరుగకుండా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ఆదేశించినట్లు తెలిపారు.



# దశ దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం స్తంభంపల్లి (పిపి) గ్రామానికి చెందిన బౌతురాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం దశ దినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య , మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిఏ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి రాజేష్, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు బౌతు లక్షి ్మ, యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలా యాదగిరిరావును



# పరామర్శించిన పుట్ట మధు

మల్హర్ రావు, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు వాలా యాదగిరిరావు మాతృమూర్తి వాలా రమాదేవి సోమవారం ఉదయం అకస్మాత్గంగా మరణించగా విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ సంఘటన స్థలానికి చేరుకొని రమాదేవి పార్దేవ దేహానికి




## విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించిన వార్డెన్ సదానందం పై చర్యలు తీసుకోవాలి

### స్వేరో స్టూడెంట్స్ యూనియన్(SSU )హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ స్వేరో

*మార్చి 17, ప్రభాతవార్త బాలసముద్రం :*

కాకాజీ కాలనీ లోని ఎస్సీ హాస్టల్ లో గత నెల ఫిబ్రవరి 21వ తేదీన వార్డెన్ సదానందం విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి విద్యార్థుల చేయి విరిగేలా కొట్టిన విషయం అందరికీ తెలిసిందే, కానీ వారిపై ఇంతవరకు చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అని సర్వో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెల్తూరి సాయికుమార్ అన్నారు. అదే విధంగా ఈ సంఘటన జరిగి 25 రోజులు అవుతున్న ఇప్పటివరకు స్థానిక ఎస్సీ డీడీ స్పందించకపోవడం వారిపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈరోజు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా నిర్వహించి విద్యార్థులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది అని అన్నారు. అదే విధంగా వార్డెన్ సదానందం ని వెంటనే విధుల నుంచి పూర్తిగా తొలగించాలని సాయికుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నోటీసులకే పరిమితం చేసి విద్యార్థులకు అన్యాయం చేయాలని చూస్తున్న ఏ అధికారులనైనా వదిలిపెట్టొద్దని తెలియజేయడం జరుగుతుంది అని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు చెట్టుపల్లి శివకుమార్ , రాజ్ కుమార్ ,చరణ్ ,రఘు, శ్రీరామ్ ,కృష్ణ ,ప్రవీణ్ ,చందు తదితరులు పాల్గొన్నారు.




## లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### ధర్మ సమాజ్ పార్టీ రీజనల్ ఇంచార్జ్ మేకల సుమన్

*మార్చి 17, ప్రభాతవార్త బాలసముద్రం :*

సోమవారం ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజు చేపట్టబోయే ఒక లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ వరంగల్ జిల్లాలో చేయడం జరిగింది అని వరంగల్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ రీజినల్ ఇంచార్జ్ మేకల సుమన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏప్రిల్ 14, 2025 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున డాక్టర్ విశారదన్ మహరాజు ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు మూడు సంవత్సరాల మూడు నెలల కాలం పాటు జూలై 11 2028 వరకు మాభూమి రథయాత్ర ధర్మ సమాజ్ పార్టీ మరియు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ల ఉమ్మడి కార్యచరణలో చేపట్టబోతున్నట్లు దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అని ధర్మ సమాజ్ పార్టీ రీజినల్ ఇంచార్జ్ మేకల సుమన్ అన్నారు. ఈ యాత్రలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను రాజకీయంగా చైతన్యం చేస్తూ తెలంగాణలో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని వరంగల్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ రీజినల్ ఇన్చార్జ్ మేకల సుమన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ కట్కూరి సునీల్, ఉపాధ్యక్షులు సిలువేరు రవి, జిల్లా నాయకులు రొడ్డ మురళీకృష్ణ, సంఘాల శివకృష్ణ, బర్ల నాగేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దు.

### సైకాలజిస్ట్ పోగు అశోక్.

*శాయంపేట, మార్చి 17, (ప్రభాతవార్త)*

పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోగు అశోక్ అన్నారు.ఈనెల 21 నుండి రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను రాయబోతున్నారు. ఈ సమయంలో విద్యార్థులలో తెలియని భయం, ఒత్తిడి ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి విద్యార్థులు పరీక్షలు అంటే ఎలాంటి భయం లేకుండా, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచిస్తున్నారు. నేను బాగా చదవగలను, నేను పరీక్షలను బాగా రాయగలను, నాకు మంచి ఫలితాలు వస్తాయి, అనే ఆశావాహ దృక్పథంతో, మీ మీద మీకు నమ్మకం కలిగి ఉండాలని, మీ మీద మీకు విశ్వాసం ఉండాలని, మహోన్నత విశ్వాసాల నుండి మహత్తర విజయాలు సాధించబడతాయి అని, ఆత్మవిశ్వాసం మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి చదవాలి, ఆసక్తితో చదవడం వల్ల అద్భుత ఫలితాలు వస్తాయి. ఆసక్తి ఉంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు అని చెబుతున్నారు. విద్యార్థులు ఈ సమయంలో మనసులో ఎలాంటి నెగటివ్ ఆలోచనలు దరిచేరనీయకుండా, తాము గతంలో సాధించిన విజయాలు, సందర్భాలను గుర్తుకు చేసుకుంటూ ఉండాలి. దీనివలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలుగుతారు. పట్టుకుంటే పాదరసంలా జారిపోయే



సమయం అత్యంత విలువైనదిగా గ్రహించి బంగారంలో ఉన్న ప్రతి చిన్న కణానికి ఎంతటి విలువ ఉందో ఇప్పుడు మీ ముందున్న ప్రతిక్షణం అంతే విలువైనదిగా భావించి, సమయపాలన పాటించి పరీక్షలకు సిద్ధం కావాలి. ఈ సమయంలో విద్యార్థులు మీ యొక్క సమయాన్ని వృధా చేసే సెల్ ఫోన్లు టీవీలు చాటింగ్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. సాగిపోయే కాలం మీ కోసం ఆగిపోదు, కరిగిపోయే ప్రతిక్షణం మీకోసం పెరిగిపోదు, అందుకే కాలం వెంట పరిగెత్తు విజయాలను సాధించు అని మహాత్ముడు అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రతి విద్యార్థి పరీక్షలు అద్భుతంగా రాయాలని సూచిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఆహారం విషయంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది సాత్విక ఆహారం శాఖాహారం తొందరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి. మధ్య మధ్యలో తగినంత నీటిని తీసుకోవడం ఉత్తమం. ఈ సమయంలో విద్యార్థులు ఎవరైనా ఒత్తిడికి లోనైతే, పరీక్షలంటే భయం కలిగినట్లయితే వాటిని తొలగించడానికి తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ విద్యార్థులకు తోడ్పాటును అందిస్తుందని, విద్యార్థులు 9391117100,9440890073 ఫోన్ నెంబర్లను సంప్రదించి తమ ఒత్తిడిని,భయాన్ని తొలగించుకోవచ్చు అని సైకాలజిస్ట్ పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

### మరో వ్యక్తికి తీవ్ర గాయాలు.

*హసన్ పర్తి, మార్చి 17, ప్రభాతవార్త.*

ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో, ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలయి చికిత్స పొందుతున్నాడు. స్థానిక హసన్ పర్తి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న మేకల సుశాంత్ తండ్రి సురేష్(19), తన స్నేహితులైన తాండ్ర విజయ్ తండ్రి సమ్మయ్య(19), చెన్నంగుల వర్ధన్ తండ్రి రమేష్(18) లను ద్విచక్ర వాహనం(గిళీ19బి1130) పై ఎక్కించుకొని ఆదివారం అర్ధరాత్రి ఎర్రగట్టు జాతరకు వస్తున్న క్రమంలో, ముచ్చర్ల క్రాస్ రోడ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు వారు తెలిపారు. వీరి స్నేహితుల ద్వారా 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి ముగ్గురిని నగరంలోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్ తీవ్రంగా గాయపడిన సుశీలను పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించాడు. అదేవిధంగా మరుసటి రోజు ఉదయం తాండ్ర విజయ్ కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వర్ధన్ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు హసన్ పర్తి ఎస్సై దేవేందర్ తెలిపాడు. మృతుడు సుశాంత్ తండ్రి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

## గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 17*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.



## ముగిసిన క్రికెట్ క్రీడోత్సవాలు

### విన్నర్స్ అంజలి కిడ్నీ సెంటర్ ఎలేవేన్,రన్నర్స్ కోటి ఎలెవన్.

### మొదటి బహుమతి ట్రోఫీ, 60 వేల రూపాయలు.

### రెండవ బహుమతి ట్రోఫీ, 40 వేల రూపాయలు.

*హసన్ పర్తి, మార్చి 17, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల కేంద్రంలో సుమారు 25 రోజులపాటు నిర్విరామంగా నిర్వహించిన మాస్టర్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు సోమవారం నాడు ముగిసాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 25 టీముల మధ్య జరిగిన ఈ పోటీలలో సోమవారం హనుమకొండ కు చెందిన అంజలి కిడ్నీ సెంటర్ ఎలెవన్ టీం కు, హసన్ పర్తి కి చెందిన కోటి ఎలెవన్ టీం ల మధ్య జరిగిన తుది పోరులో హనుమకొండ కు చెందిన అంజలి కిడ్నీ సెంటర్ఎలేవేన్ టీం విజేతగా నిలిచి ట్రోఫీతో పాటు 60 వేల రూపాయల క్యాష్ ప్రైజ్ ను చేజిక్కించుకుంది. రెండవ విజేతగా నిలిచిన కోటి ఎలెవన్ టీం ట్రోఫీతో పాటు 40000 రూపాయల క్యాష్ ప్రైజ్ ను చేజిక్కించుకుంది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చ్చేసిన స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, టిఆర్ఎస్ 66 వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ లు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు సమైక్యతకు నిదర్శనం గా నిలుస్తాయని తెలిపారు. గెలుపోటములను సహజంగా తీసుకునే మంచి గుణం క్రీడల ద్వారా వస్తుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.క్రీడలు ఆయుష్షును పెంచుతాయి..... డాక్టర్ నరేష్.ఏదో ఒక రకమైన క్రీడను ఆడడం వలన శరీరంలో ఒక రకమైన ఎంజైములు ఉత్పత్తి అయి వారి ఆయుష్షును పెంచుతాయని డాక్టర్ నరేష్ తెలిపాడు. అంజలి కిడ్నీ సెంటర్ ఎలెవన్ టీంకు నాయకత్వం వహించిన డాక్టర్ నరేష్ మొదటి బహుమతి అందుకున్న అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. కరోనా అనే మహమ్మారి జనజీవన స్రవంతిని అతలాకుతలం చేయడమే కాకుండా, ఏ వ్యక్తి ఎప్పుడు, ఎలా మరణిస్తున్నాడో అంతుపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతి వ్యక్తి వయస్సుతో నిమిత్తం లేకుండా ఏదో ఒక రకమైన క్రీడ ద్వారా శారీరక శ్రమను చేసినట్లయితే, శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం పెరిగి అకస్మాత్తుగా వచ్చే మరణాల నుంచి కొంతవరకు విముక్తి పొందవచ్చు అని సూచించాడు. యువకులు ఖాళీ సమయంలో అనవసరమైన సెల్ ఫోన్ ఆటలకు దూరంగా ఉండి, మైదానపు ఆటలకు దగ్గర కావాలని ఆయన కోరాడు. అనంతరము క్రీడానిర్వాహకులైన కోడల మురళి, వల్లాల యుగంధర్, ఆకుతోట దయాకర్, శీలం తిరుపతి, వంశీ, ఇన్సూరెన్స్ వెంకటేశ్వర్లు, నల్ల గోపి, వేల్పుల సంపత్ యాదవ్, పరుస సతీష్, శీలం వంశీ తదితరులు క్రీడలను ప్రోత్సహిస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న నాగమల్ల సురేష్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం లోని భాగంగా కంటి సెలు కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ,కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రారంభించారు. రాష్ట్రీయ బాల సస్త్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కంటి చేఅద్దాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ,,విద్యార్థులను ,ఉద్దేశించి మాట్లాడుతూ,కంటిలోపాలను కంటి అద్దాలతో పాటు, పోషకాహార మైన ఆకు కూరలు, గుడ్లు ,చేపలు పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాల కొరకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేశాము. ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు మరియు సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరుపుతామని డిఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,డెమో. సంపత్ డాక్టర్. శ్రీలత, డాక్టర్. మల్లికార్జున్ , పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ ,ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.



# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్. కిరణ్ కుమార్ వర్మ



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** బిఆర్ఎస్ పాలన మాకొద్దు అంటూ ప్రజలు తీర్పు ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులకు తెలిసి రాలేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్. కిరణ్ కుమార్ వర్మ అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూన్నట్లు ప్రకటనలో తెలిపారు.టిపిసిసి, డిసిసి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాలతో ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ వర్మ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ దళితుడుని ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి మోస పూరిత వాగ్దానాలు చేసిందన్నారు.బి అర్ ఎస్ నాయకులకు దళితులంటే చిన్నచూపు ఎందుకన్నారు. ప్రతి దళితుడికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి దళితులను మోసం చేయటం జరిగిందన్నారు.ఈ మోసా పూరిత మాటలకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని.డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నాని ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ, సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసం రమేష్, బొల్లె పురుషోత్తం, షేక్ షంషుద్దీన్, యాస మహేష్, కోకిల మల్లికార్జున్, గూటం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

*ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :*

మార్చి 21వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జీ పాణిని గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 3134 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు, దీనికిగాను 21 పరీక్షా కేంద్రాలలో 21 చీఫ్ సూపర్డెంట్లు, 21 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను నియమించగా సుమారు 170 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నూతనంగా విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ అందజేయడం జరుగుతుందని, ఫిజిక్స్ మరియు బయాలజీ పరీక్షలకు 12 పేజీల బుక్ లెట్ అందజేయడం జరుగుతుందని వారు అన్నారు. విద్యార్థులకి వార్షిక పరీక్షా సమయంలో అందించే ఓఎంఆర్ షీట్ పై అవగాహన కోసం ప్రీఫైనల్ సమయంలో 2 పరీక్షలకు ఓఎంఆర్ షీట్ అందజేసి అభ్యాసం చేయించడం జరిగిందని వారు అన్నారు. పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలిఏ సి జి ఈ అప్పని జయదేవ్పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో నిరక్ష్యం వహించకూడదని వారు అన్నారు. పరీక్షల సమయంలో




నిబంధనల మేరకు విద్యార్థులకు ఎటువంటి భయాందోళనలు లేకుండా ప్రశాంత మైన వాతావరణంలో పరీక్షా కేంద్రం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం మెడికల్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉంటారని, ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు పరీక్షా సమయానికి గంట ముందు మరియు అనంతరం బస్సులు అందుబాటులో ఉండేట్లుగా చర్యలు తీసు కోనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు ముందస్తుగా హాల్ టికెట్లు ప్రధానోపాధ్యాయుల వద్ద తీసుకొని ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని మరియు ప్రతిరోజు పరీక్షకు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని వారు అన్నారు. విద్యార్థులు ఎవరి పెన్నులు పెన్సిల్స్ వారే తెచ్చుకోవాలని పరీక్ష సమయం మధ్యలో పక్కన ఉన్నటువంటి విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు కలిగించకూడదని వారు అన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతి పరిష్కరించాలి.

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ములుగులో భూక్యా జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

### 300 మందికి బిపి, షుగర్ వైద్య పరీక్షలు



**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరం 12వ విడత లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. శ్రీ సత్య కంటి ఆసుపత్రి డా. అఖిల్ పర్యవేక్షణలో బీపీ, షుగర్ అత్యదునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి శిబిరానికి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పేద ప్రజలు హాజరై తమ కంటి లోపాలను దాదాపు 300 పై చిలుకు ప్రజలు పరీక్షి ంచుకోగా, వారిలో 39 మంది ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్లు నిర్ధారించారు. ఆపరేషన్ నిమిత్తం వారికి మహబూబాబాద్ జిల్లా యందు శ్రీ సత్య కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ రాబోయే కాలంలో మెగా హెల్త్ క్యాంపులో ఉచిత కంటి వైద్య శిబిరాలు మరియు ఆరోగ్యపరమైన వివిధ క్యాంపులను గ్రామ గ్రామాన నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలి

### ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి



**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం వెంటనే ప్రకటించాలని ములుగు మండల తహసిల్దార్ విజయభాస్కర్ గారికి సిఐటీ యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీని పిలుపుమేరకు ములుగు జిల్లాలో 9 మండలాల త హసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి 9 మంది తహసీల్దారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అనేది నిర్ణయించేసి ఇవ్వకుండా పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందని అన్నారు. గతంలో హెల్త్ కమిషనర్ గారితో చర్చలు సందర్భంగా ప్రమాద బీమా కల్పిస్తామని ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయాలనీ.ఎల్సిడిసి పోలియో ఎన్ సి డి తదితర సర్వేల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్నా 6 నెలల పి ఆర్ సి వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఫిక్స్డ్ వేతనం ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల, కవిత, గుండెబోయిన రమాదేవి, రేణుక, సభిత, పద్మ, అరుణ, జ్యోతి, సుజాత, యశోద, సునీత. ధనలక్ష్మి ్మ. ఈశ్వరి. స్వర్ణ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి

**విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి.**
**భయం వీడి.. పట్టుదలతో చదవాలి.**
**మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు.**
**ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్.**
**పదవ తరగతి పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్య మైనవి బాగా చదవాలి.**
**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి.**
**10వ తరగతిలో 100!! ఫలితాలు సాధించాలి.**
**చల్వాయి జడ్పీహెచ్ఎస్, కేజీవిబీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ.**



గోవిందరావుపేట ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100!! ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిరక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## జెడ్పి హెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలలో "ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ " కార్యక్రమం

ఏటూరునాగారం రూరల్, మార్చి 17, ప్రభాతవార్త:



మండలంలోని రామన్న గూడెం జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల లో " ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ " కార్యక్రమం లో భాగంగా హర్యానా రాష్ట్రానికి చెందిన హర్యాని భాష, వేషధారణ, ఆహార పదార్థాలు, నృత్య ప్రదర్శ నలను పరిచయం చేయడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్యానా వేశాధారణ లో మెరిసారు, ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ, భారత దేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం అని, భిన్నత్వం లో ఏకత్వమని అన్ని సంస్కృతులను గౌరవించాలని సూచించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా జయలక్ష్మి మేడం బాజరి కె కిచిడి, బాజరి కె లడ్డు లను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సూర్యనారాయణ, కోడి వెంకట్, జయలక్ష్మి, రమాదేవి, రాంబాబు, దేవా, నర్సయ్య, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు.

**ఏటూరునాగారం రూరల్,మార్చి 17, ప్రభాతవార్త :** మార్చి 2025 నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది, దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని, యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికతను, ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది, నిరుద్యోగిత రేటును తగ్గించండి, స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి, సామాజికఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ, "ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి" అని అన్నారు. కావున ఏటూరునాగారం మండలం లోని యువతీ యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతీ యువకులకు తెలియచేయాలని రఘు అన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

**ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం.**





**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గోవిందరావు పేట మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చల్వాయి లో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్. గోవిందరావుపేట ప్రభాతవాప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభ తరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# మాదిగ దండోరా నిరాహార దీక్ష

**దీక్షను ప్రారంభించిన వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గోవింధరావుపేట మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారి దుంపెల్లి గూడెం జాంక్షన్ లో సోమవారం ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఉద్యమ నేతలు, ముఖ్య అతిదులైన వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్, దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యామాదిగ, దీక్షా శిబిరములో ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎస్సీల వర్గీకరణ అమలు చేయకపోతే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నియామకలో మాదిగ, మాదిగ ఉప కులాలకు తీవ్ర నష్టం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ నియమకాలు చేపడితే మాదిగలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగలు పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో చేసినపోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటిది వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలకు ఏం న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆగమేఘాల మీద అసెంబ్లీ లో బిల్లు పెట్టిన షెడ్యూల్డు కులాల వర్గీకరణ జాబితాలో తక్కువ జనాభా కలిగి ఎక్కువ ఉద్యోగాలు పొందిన కులాలు ఏ గ్రూపు కలిగి ఉండడం సి గ్రూపులో దేశంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి పొందిన మాల కులంలో ఉంచిన నేతాకానీ కులాన్ని ప్రత్యేకంగా గ్రూపును కేటాయించకుండా తప్పుల తడక ఉన్నటువంటి వర్గీకరణ నివేదిక ను సరి చేయకుండానే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 నియామక ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అంటే మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలను ఇంకా పదేళ్ల పాటు ఉన్నత ఉద్యోగ రంగంలోకి రాకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గమనిస్తూన్నరని మాదిగ ఉపకులాల ప్రజలు చైతన్యం తో హక్కుల ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ముమ్మాటికి మాదిగలకు మాదిగ ఉపకులాలకు, నేతకాని కులానికి, ప్రత్యేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నష్టం చేస్తుందని దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలు, పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ చేస్తున్నా పోరాటాన్ని అర్థం చేసుకొని వెంటనే గ్రూప్ 1 , 2 , 3 నియామకాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు రావాల్సిన ఉద్యోగాలు వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం వర్గీకరణ లేకుండా డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాల్లో వర్గీకరణ అమల్లో లేకపోవడంతో మాదిగలకు 11 వందల ఉద్యోగాలు రావలసి ఉండగా మాదిగలకుమాదిగ ఉప కులాలకు కేవలం 300 నుంచి 400 వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చి దాదాపు 700 ఉద్యోగాలు మాదిగలు నష్టపోయారని అణగారిన జాతులను అట్టడుగుకు నెట్టి వేసే కుట్రలను



మాదిగ దండోరా గమనిస్తుందని ఇలాంటి చర్యలు ప్రభుత్వం మానుకొని మాదిగల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరుచున్నా. దీక్షా శిబిరంనకు విచ్చేసి మద్దతు ప్రకటించిన ఎన్ హెచ్ ఆర్ సి. జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, దీక్షలో ఉద్యమకారులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనగంధుల మొగిలిమాదిగ, మండల కార్యదర్శి జగిడి ప్రకాశ్ మాదిగ గోవిందరావు పేట గ్రామ బూత్ అధ్యక్షులు కేశపాక కార్తీక్ మాదిగ, మాదిగ డప్పు కళ మండలి మండల నాయకులు జన్ను సాంబయ్యమాదిగ, కొత్తపల్లి నరేష్ మాదిగ, గోపీదాస్ చిన్న సారయ్యమాదిగ, తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు ఎన్ హెచ్ ఆర్ సి, మండల అధ్యక్షులు కొండి రమేష్ మహాజన్ ఎం ఎస్ పి, మండల అధ్యక్షులు పసుల భద్రయ్య మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్, మండల నాయకులు అజ్మీరా రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విద్యార్థుల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం, ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కంటి పరిరక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు



సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులకు తిరిగి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భూపాలపల్లిలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన 658 మంది విద్యార్థుల్లో 292 మందికి మొదటి విడతగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, మిగిలిన విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కంటి పరీక్షల నిర్వహణ కోసం చిట్యాల, మహాదేవ్‌పూర్ మండలాలను యూనిట్‌గా తీసుకుని 4 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈ టీముల్లో ఇద్దరు వైద్యులు, ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక ఏఎన్ఎం, ఆప్తమాలజిస్టులు పర్యవేక్షణలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు. విద్యార్థుల దృష్టి సమస్యలను తొందరగా గుర్తించడం ద్వారా, వారి విద్యాభ్యాసంపై దుష్ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్బిఎస్కె కో ఆర్డినేటర్ డా శ్రీనివాస్, పిఓ ప్రమోద్, ఆర్బిఎస్కె సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మార్చి17 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచలోని గల ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతీవిద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

## -జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో

మహబూబాబాద్ బ్యూరో,మార్చి17,ప్రభాతవార్త:



రబీ సీజన్ 2024-25లో ధాన్యం కొనుగోలకు సిద్దంగా ఉండాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలసి మాట్లాడుతూ జిల్లాలో 432ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు, 1లక్ష 79వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అన్నారు. రబీ ధాన్యం కొనుగోళ్లకు జిల్లావ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, రవాణా సమయంలో ఎలాంటి ఆలస్యం చేయరాదన్నారు. సివిల్ సప్లై, రెవెన్యూ, సహకార శాఖ, ఐకెపి, పోలీస్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ , రవాణాశాఖల సమన్వయంతో కలసి పనిచేసి జిల్లా లక్ష్యం చేరాలన్నారు. రైతులకు ధాన్యానికి సంబందించిన డబ్బులు వెంటనే జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్‌లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు, కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డివోలు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ మధుసూదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏవో విజయనిర్మల, సివిల్ సప్లై ప్రేమ్‌కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డిఎం కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, డిఎంఓ వెంకటేశ్వర్, మెప్మా పిడి విజయ, ఎల్‌డిఎం మూర్తి, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, మార్కెట్ కమిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు పందిరిస్తంభం స్థాపన

జనగామ టౌన్, మార్చి17 ప్రభాతవార్త :



శ్రీరామ నవరాత్రులు పురస్కరించుకొని 72వ శ్రీరామ నవమి ఉత్సవల ఏర్పాటుకోసం సోమవారం ఉదయం జనగామపట్టణ పురోహితులు అప్పయ్య శాస్త్రిచే గణపతి పూజ నిర్వహించారు. అనంతరం పందిరి స్తంభం (గుంజ) స్థాపన ఏర్పాటు చేశారు. పజ్జూరి గోపయ్య, మహంకాళి హరిశ్చంద్ర గుప్త, పోకల లింగయ్య, పజ్జూరి జయహరి, ఐత శ్రీకాంత్, పోకల వేణు, నందు బజాజ్, సోమ హనుమంతరావు, బచ్చు అశోక్, బుస్స పాండు, కందుకూరు శ్రీనివాస్, గోవిందులోయ, ఆర్గుల శ్రీనివాస్, ద్వారకదాసు బజాజ్, అయిత శ్రీనివాస్, బచ్చు రమేష్ పెద్ది శంకర్ తదురులు పాల్గొన్నారు.

# పది పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి

## జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలకు ఏర్పాటు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## పరీక్షలకు హాజరుకానున్న 3,449మంది విద్యార్థులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం.9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్దులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహాశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. చీఫ్ సూప



రింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలని పరీక్షలు ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలపై కాకుండా క్లోజ్డ్ వాహనాలలో పోలీస్ భద్రత నడుమ తరలించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారు లను ఆదేశించారు. సురక్షి త మంచినీరు సరఫరా చేయాలని. మున్సిపల్, పంచాయతి అధికారు లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి వ్యర్దాలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించు సిబ్బందికి సైతం కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్స్, ఎలట్రానిక్ పరికరాలు అనుమతించడం వల్ల ఫోటోలు తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని, ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తక్షణమే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా రూట్ల వారిగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్టీసీ సిఎంకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పాలకుర్తి విద్యార్థుల ఎంపిక

పాలకుర్తి, మార్చి17 ప్రభాతవార్త :

ఈనెల 13న జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాలకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. 100మీటర్ల రన్నింగ్ విభాగంలో గుంజే శ్రీవల్లి, 400 మీటర్ల రన్నింగ్‌లో లకావత్ నిఖిల్ విజేతలుగా నిలిచారు. ఈనెల 23న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఆయా విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సొమ్మల్లు, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి సోమవారం తెలిపారు. అథ్లెటిక్స్ పోటీల్లో గెలిచిన విద్యార్థులను పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్, గుగులోతు బలరాం, అశోక్ కుమార్, మరియా జత్రుత, రవి నరసింహామూర్తి మాలతి, గ్రామస్తులు, తల్లిదండ్రులు శాలువాతో సత్కరించి అభినందించారు.





# ఆస్తి, నీటి పన్నుల సేకరణలో లక్ష్యాన్ని సాధించండి

ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించండి.
రంజాన్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి
గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.
కమిషనర్ డాక్టర్ అశ్విని
అశ్విని తానాజీ వాఖడ్ తో కలిసి అధికారులతో
సమీక్షి ంచిన మేయర్



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని అంకిత భావంతో సాధించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం మేయర్ జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ తో కలిసి 2024 25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని, రంజాన్ పండుగ సందర్భంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాట్లపై సమీక్షించి వేగవంతంగా నిర్వహించుటకు అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్లు పన్నుల సేకరణ పై సర్కిళ్ల వారీగా సమీక్షిస్తూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో 118.06 కోట్ల రూపాయల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 51 శాతంతో 60. 17 కోట్ల రూపాయలు సేకరించడం జరిగిందని, నీటి పన్ను లక్ష్యం రూ 30.18 కోట్లు కాగా, కేవలం 79 లక్షల రూపాయలుసేకరించడం జరిగిందన్నారు.పన్నుల వసూళ్లకు కేవలం పక్షం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నదని, కనీసం 85 శాతం పన్నుల సేకరణే లక్ష్యంగా అంకిత భావంతో సమష్టిగా కృషి చేయాలన్నారు.కాజిపేట్, కాశిబుగ్గ సర్కిళ్ల పరిధిలో ప్రతి సర్కిల్ నుండి గుర్తించిన వంద మంది బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇదివరకు అందజేయడం జరిగిందని, పన్ను చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించి ప్రాపర్టీస్ లను సీజ్ చేయాలని ఆదేశించారు. కమర్షియల్, అపార్ట్మెంట్స్, రెసిడెన్షియల్ లలో పెండింగ్ లో ఉన్న నల్లా పన్ను చెల్లించని వారిని వెంటపడి సేకరించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పురోగతిపై సమీక్షించగా, జిడబ్ల్యు ఎంసి పరిధిలో భూముల క్రమబద్ధీకరణకు లక్ష దరఖాస్తులు రాగా వాటిలో 14, 088 మంది క్రమబద్ధీకరించుకొనుటకు ఫీజులు చెల్లించారని, 680 మందికి క్రమ బద్ధీకరణ ధ్రువపత్రాలు అందజేయడం అధి కారులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ నగర ప్రజలు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ కోరారు. 26 ఆగస్టు 2020 కు ముందు కచ్చా లేఅవుట్ చేసినవారు వాటిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, ఎల్ ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ముందుకు వచ్చి 25!! రిబేట్ తో ఈనెల 31 తేదీలోగా ఫీజులు చెల్లించి క్రమబద్ధీ కరించు కోవాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 10 ప్రాంతాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రం నుండి ప్రతిరోజుఆర్పీలు ఫోన్ల ద్వారా ఎల్ఆర్ఎస్ దరకాస్తు దారులకు ఫీజులు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీ కరించు కోవాలని కోరడం జరుగు తుందన్నారు. దీనికి తోడుగా వివిధ ప్రచార మాధ్య మాలు, హోర్డింగ్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ఎల్ ఆర్ ఎస్ పై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ త్వరితంగా ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. రంజాన్ పండు ఏర్పాట్లపై మేయర్ సమీస్తూగత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా బల్దియా ఆధ్వర్యంలో మసీదులకు, ఖబ్రస్తాన్ లకు లైటింగ్ లు, ఈద్గాలో పరిశుభ్రం చేయడం, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా కుక్కల బెడద నివారణ నిమిత్తం కార్పొరేటర్ల సహకారంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో కుక్కల కొరకు నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్చార్జిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, టాక్సేషన్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, తదితర విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు మానవ అక్రమ రవాణా ఆపడానికి కృషి చేయాలి

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి.
డిఆర్డిఏ సెర్ప్ ఏపిఎం లు వేణు, కిరణ్





**వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 17 ప్రభాతవార్త :** మానవ అక్రమ రవాణా పై మహిళలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట సెర్ప్ ఏపిఎం వీర్ల వేణు, ట్రైనర్ రాయపర్తి ఏపీఎం కిరణ్ లు అన్నారు సోమవారం మండల కేంద్రంలో బృందావన మండల సమైక్య కార్యాలయంలో వివో ప్రతినిధులకు, వివో ఏ లకు (హ్యూమన్ ట్రాఫికింగ్) మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాయపర్తి ఏపిఎం కిరణ్ వర్ధన్నపేట ఏపీఎం వేణులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొంతమంది మోసపూరితమైన వ్యక్తులు మాయ మాటలతో అమాయకులను టార్గెట్ చేసి, బాండెడ్ లేబర్ గా, సెక్స్ వర్కర్లుగా మార్చుతున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిస్సహాయులైన పేదలను వారి అవసరాలను ఆసరా చేసుకుని ఉద్యోగ అవకాశాల పేరుతో మహిళలు, బాలికలను డబ్బు ఏరా చూపి, వివిధ నగరాలలో అమ్ముతున్నట్లు తెలిపారు. చిన్నారులను కిడ్నాప్ చేసి బిక్షటన చేయిస్తున్నారని, కొందరు అవయవాల మార్పిడికి, మరికొందరు లైంగిక అవాంఛ తీర్చుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మానవ అక్రమ రవాణా నిర్మూలించుటకు మహిళలందరూ అవగాహన పెంపొందించుకొని, సంకటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల సమైక్య ప్రతినిధులు అరుణ పల్లవి సునీత, రజిత, సీసీలు గోలి కొమురయ్య రమేష్ వివిధ గ్రామాల వివోల ప్రతినిధులు కట్ట రజిత, శ్వేత, నజీమా, అనిత సరిత, మోనిక, పద్మ మంజుల, శోభ వివోఏలు హైమా, బిర్రు దయాకర్, పద్మ రమ కవిత కత్తి స్రవంతి శోభ సుభద్ర ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పెద్దపల్లి ఎమ్మెల్యే పరామర్శ

**శాయంపేట, మార్చి 17, (ప్రభాతవార్త)** మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన తడుక మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పరామర్శించారు. మల్లక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వరంగల్ వార్త

## ఆశాలు ఎమ్మార్వో కు వినతి పత్రం

**భీమదేవరపల్లి మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆశ వర్కర్లు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. సోమవారం రోజున భీమదేవరపల్లి మండల ఆశా వర్కర్లు ఎమ్మార్వో ప్రవీణ్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఇన్సూరెన్స్, పెన్షన్, క్యాజువల్యూస్, ప్రసూతి సెలవులు, యూనిఫారం, పి అర్ సి ఏరియర్స్, లెప్రసీరియర్స్, పల్స్ పోలియో ఏరియర్స్,తో పాటు పారితోషకం లేని పనులు తొలగించాలని,పని భారం తగ్గించాలని, ఎన్నిక హామీలను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, సునీత ,కళ్యాణి, భాగ్య, రాజమణి ,లక్ష్మి, పద్మ, ఆశ వర్కర్లకు అంబేద్కర్ సంఘంజిల్లా అధ్యక్షులు షడిక్ మద్దతు తెలిపారు



## రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజాద్ భాష పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి తీర ప్రాంతంలో సింజంట కంపెనీ మొక్కజొన్న సుమారు 19 ఎకరాలలో వేయడం జరిగింది. ఈ మొక్కజొన్న విషపూరితమైన నకిలీ మొక్కజొన్నలు ఇవ్వటం మూలంగా రైతాంగం నష్టపోయింది అన్నారు. కావున రైతాంగానికి వెంటనే 150000 నష్టపరిహారం ఇవ్వాలని. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని. పహాని నకల ఆధారంగా తీసుకున్న రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని. సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని. లక్నవరం రామప్ప కాలువ రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని. మిర్చి రైతులకు క్వింటాకు 25 వేల ధర చెల్లించి మార్కె హెడ్ ద్వారా కొనుగోలు చేయాలని. ములుగు జిల్లాలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని. యాసంగి రైతులను దేవాదుల నీటి ద్వారా మరియు ములుగు మండలంలోని లక్నవరం ముప్పు రైతులను ఎస్సారెస్పీ కాలువ ద్వారా నెల రోజులపాటు నీరు ఇచ్చి పంటలను కాపాడాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములను డిమాండ్ చేసినారు. ఈ ధర్నా సందర్భంగా రైతు సంఘం నాయకులు బండి నరసయ్య, జక్కుల ఐలయ్య, సారయ్య, వాసం రమేష్, ధనసరి పాని, మర్రి స్వామి, చీడ మహేందర్, గొంది సాంబయ్య, కోరిక వెంకట్ రమణ, వాంకుడు వెంకట్రాం, తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య మద్దతు తెలిపి మాట్లాడినారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# జనగామ వార్త

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

**- డీఈఐఓ కె.జితేందర్‌రెడ్డి**

*జనగామ టౌన్, మార్చి17 ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు డీఈఐఓ కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం 9వ రోజు ఇంటర్ మొదటిసంవత్సరం జరిగిన పరీక్షలకు జనరల్, ఒకేషనల్ 4678 విద్యార్థులకు గాను 238మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 4440పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా డిఐఈఓ కె.జితేందర్‌రెడ్డి జనగాం పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు జనగాంలో, నర్మెట పరీక్ష కేంద్రాలను సందర్శించారు. డీఈసీ సభ్యులు పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పల పరీక్ష కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 6మాల్ ప్రాక్టీస్ నమోదయ్యాయని తెలిపారు.

## 28న కేయు సాంకేతిక సిబ్బంది సంఘంఎన్నికలు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి17 ప్రభాతవార్త :*




కాకతీయ విశ్వవిద్యాలయ సాంకేతిక సిబ్బంది సంఘం (కెయుటిఎస్ఎ) ఎన్నికల కోసం సన్నద్ధమవుతోంది. ఈఎన్నికలు ఈనెల 28న జరగనున్నాయి. ఈఎన్నికలకు సంఘంలోని ముఖ్య పదవులకు తమ నామినేషన్లను అధికారికంగా సమర్పించారు. నామినేషన్లు కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య మనోహర్ కు సమర్పించారు. నామినేషన్లను సమర్పించిన వారిలో డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అధ్యక్ష పదవికి, ఎన్.రాము జనరల్ సెక్రటరీకి, మెట్టు రవి వైస్ ప్రెసిడెంట్ పదవికి, వై. రవికుమార్ జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) పదవికి, వై.బాబు జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవికి, వి.ప్రేమసాగర్ కోశాధికారి పదవికి పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకత న్యాయాన్ని నిర్ధారించడానికి దగ్గరి నిఘాలో ఉందని రిటర్నింగ్ ఆఫీసర్ సంఘం నియమావళి, నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించబడతాయని ఆచార్య తాళ్లపల్లి మనోహర్ పోటీదారులకు హామీ ఇచ్చారు.

## మృతుడు బాలాచారి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మార్చి17 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండల కేంద్రంలోని బీడీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన బాలచారి అకస్మాత్తుగా సంపులోపడి మృతిచెందగా ఆయన కుటుంబానికి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా నిరుపేద కుటుంబానికి తోచిన సహాయం చేసి అండగా నిలిచిన నల్లనాగుల శ్వేత వెంకటచారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి, నాయకులు గుర్రం బాలరాజు, దాచేపల్లి రాజయ్య, కొడవటూర్ దేవస్థాన డైరెక్టర్ వెంకటయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అవసరాలు తీర్చేవిధంగా ప్రభుత్వ యూనివర్సిటీలు ఉండాలి

**- కేయూ వి.సి. కర్నాటి ప్రతాపరెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి17 ప్రభాతవార్త :*

రాష్ట్రస్థాయిలో సామాజిక అవసరాలు విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని కాకతీయ విశ్వవిద్యాలయం వీసి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం పీడీఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్రెడ్డి అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీలోని సెనేట్ హాల్లో "యూజీసీ నూతన నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో విసి కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవను అందిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల అభివృద్ధికి, పరిశోధనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, విశ్వవిద్యాలయాల్లో సరైన విద్యా బోధన జరగాలంటే టీచర్ల నియామకాలు జరపాలని కాకతీయ విశ్వవిద్యాలయం విసిగా అందుకు నావంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా




ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను అడ్డం పెట్టుకొని విసీలను నేరుగా కేంద్రమే విద్యకు సంబంధంలేని వ్యక్తులను నియమించడం వల్ల కేంద్రం కర్రపెత్తనం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఇది రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నదని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారతదేశం ఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రొఫెసర్ సారంగపాణి మాట్లాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీలను విద్యార్థులే కాపాడుకోవాలని అందుకు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఉన్నత విద్యారంగాన్ని మరింత వ్యాపారమయంగా మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రైవేట్ యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు యూజీసీ విచ్చలవిడి అనుమతిలిస్తుందని మరోపక్క పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి నున్న అప్పారావు, పీడీఎస్‌యు జాతీయ నాయకులు ఈడంపాక విజయ్ కన్నా, పీడీఎస్‌యు నాయకులు డాక్టర్ సూత్రపు అనిల్, పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ, పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రాచకొండ రంజిత్ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ కళ్యాణ్ వంశీకృష్ణ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# దానం అడుక్కొచ్చిన భూమిని విక్రయించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణిలో హమాలీల వినతి**

**తొలి రోజు ఆరు ఫిర్యాదులు**

*చిట్యాల, మార్చి 17 ప్రభాతవార్త :*

దానం అడుక్కొచ్చిన భూమిని విక్రయించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన సివిల్ సప్లై గోడాం హమాలీలు తాహ సిల్దార్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. స్థానిక మండల సమస్యలను ఆయా మండలాల్లోనే పరిష్కారం సులభం అవుతుంద ని , ప్రజావాణి కార్యక్రమాలు మండల కేంద్రాల్లోనే నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇటీవల ప్రకటన చేసిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సోమవారం తాహ సిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలి రోజు వివిధ సమస్యలకు సంబంధించిన ఆరు వినతి పత్రాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. చిట్యాల గ్రామ శివారు వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన 110 మంది లబ్ధిదారుల నివేశన స్థలాలకు హద్దులు కేటాయించాలని గ్రామస్తులు ప్రజావాణిలో వినతి పత్రాన్ని సమర్పించారు. గోపాలపురం గ్రామంలో అన్న చెల్లెళ్లకు సంబంధించిన భూ సమస్య పరిష్కరించాలని సోదరి వినతి పత్రం ఇచ్చినట్లు అధికారులు చెప్పారు. జూకల్ లో ఓ రైతు కు



సంబంధించిన భూమిని పట్టా చేయమని 8 ఏళ్లుగా కార్యాలయం చుట్టూ తిరిగిన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, నవాబుపేటలో ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మండల కేంద్రానికి చెందిన సివిల్ సప్లై అమాలీలు కట్టుకూరి నరసయ్య, ఆరేపల్లి అంకుస్, నాగరాజు, దాసరపు సాంబయ్య, లు సైతం భూ సమస్యపై వినతి పత్రం ఇచ్చినట్లు చెప్పారు. సివిల్ సప్లై హమాలీలు , రోడ్డు అమాలీలు 2001 వేరువేరుగా పనులను పంచుకున్నట్లు చెప్పారు. 1997లో అప్పటి సీనియర్ హమాలీలు గ్రామానికి చెందిన బీరవోలు పాపిరెడ్డి నీ 6 గుంటల భూమిని దానం అడుక్కొచ్చినట్లు చెప్పారు. అందులో సిమెంట్ గోదాం, లేదా ఎస్సీ కమ్యూనిటీ హాల్, మినీ ఫంక్షన్ హాల్ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా నిర్మించేందుకు ఎస్సీ కాలనీ వాసులంతా నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది రోడ్డు పని హమాలీలు కాంగ్రెస్ పార్టీ ముసుగులో దానం అడుక్కొచ్చిన భూమిని విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై గత ఆరు నెలల క్రితం 24092024 న స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ ఫిర్యాదును అందుకున్న పోలీసులు సమగ్ర విచారణ జరిపినట్లు చెప్పారు. విచారణ చేపట్టిన పోలీసులు తమకు ఏ లాంటి సమాచారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు వారు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. దానం అడుక్కొచ్చిన 6 గుంటల భూమిని విక్రయించబోయే వ్యక్తులపై చర్యలు తీసుకుని, రాంనగర్ ఎస్సీ కాలనీకి భూమి చెందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . తమ వద్ద రాతపూర్వకమైన పూర్తి ఆధారాలు ఉన్నట్లు జిరాక్స్ ప్రతులను సమర్పించారని అధికారులు తెలిపారు. అట్టి స్థలంలో స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మినీ ఫంక్షన్ హాల్ నిర్మించడానికి అధికారులు సహకరించాలని వాడు కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మోబినోదిన్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ రఘుపతి, ట్రాన్స్ కో ఏ ఈ చంద్రశేఖర్, ఎంపీ ఓ రామకృష్ణ, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గీత, పి ఆర్ ఏ ఈ అరుణ, అంగన్ వాడి సూపర్వైజర్ జయప్రద, వార్డెన్ నేపాలి వేణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ వల్ల అధిక లాభాలు

*రేగొండ, మార్చి 17 ప్రభాతవార్త :*

ఆయిల్ ఫామ్ వల్ల రైతుకు అధిక లాభం చేకూరుతుందని సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాన్యం పేర్కొన్నారు. ఆయిల్ సీడ్ వల్ల టన్నుకి 20వేల850 రూపాయలు ధర పలుకుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదే క్రమంలో ఆయిల్ పామ్ కోతకు వచ్చినపంటను టన్ను కు 20.850రూపాయలు చెల్లించి సువెన్ అగ్రో ఇండస్ట్రీ వారు సోమవారం కొనుగోలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందచేసి ప్రతిష్టాత్మకంగా రైతులతో ఆయిల్



పామ్ పంటను సాగు చేయించారు. కాగా రేగొండ మండలం రూపిరెడ్డి పల్లిగ్రామనికి చెందిన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మొదటగా ఆయిల్ పామ్ ఆరు ఎకరాలలో సాగు చేయాగ, పంట మూడు సంవత్సరాల ఐదు నెలలకు కోతకు వచ్చింది. దీంతో ఒప్పందంలో భాగంగా మొక్కలను అందించిన సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధులు పంట చెను వద్దకు వెళ్లి కొనుగోలు చేశారు. అధిక ధరకు కొనుగోలు చేయడంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు. కూలీల ఖర్చు లేకుండా ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం లాభదాయకంగా ఉందని రైతు సంతోషంగా ఉందని కూలీల ఖర్చు తగ్గిందని అధిక లాభం రావడంతో ఆనందంగా ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలని సూచించారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణదారునిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

పట్టణంలోని సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేసి అక్రమ నిర్మాణం చేస్తున్న భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలని నర్సంపేట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్‌లు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీ రెవిన్యూ అధికారులు, పేదవారికి ఒక న్యాయంగా ఉన్న వారికి ఒక న్యాయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నర్సంపేట పట్టణంలో నిరుపేద కుటుంబాలు స్థలం కోసం కొనుగోలు చేసి నివాసం ఉండడానికి ఇల్లు కట్టుకుంటుంటే ప్రభుత్వ భూమి అని అనుమతులు లేవని ఇంటిని రెవిన్యూ,



మున్సిపాలిటీ అధికారులు కూల్చివేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. మరి ఏకంగా ప్రభుత్వ భూమిలో 121 సర్వే నెంబర్‌లో ఓ ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి రాత్రికి రాత్రి బోరు వేసి పిల్లర్స్ నిర్మిస్తే అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఫిర్యాదు చేస్తే అధికారులు వచ్చి పనులు ఆపాలని చెప్పినప్పటికి కూడా వారి మాటలు లెక్కచేయకుండా భూ కబ్జాదారులు ఈ రోజు వరకు కూడా అలానే అక్రమ నిర్మాణం చేస్తుంటే అధికారులు నిర్లక్ష్య ంగా వ్యవహరించడం ఏమిటన్నారు. అక్రమ కట్టడాలను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు జగన్నాథం, కార్తిక్, ఐటిపాముల వెంకన్న, దాసరి నరేష్, జాటోతు వీరన్న, పమునూరి మహేష్, రమేష్, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.




## గిరగాని సుదర్శన్‌గౌడ్‌కు సన్మానం

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



గిరిగాని సుదర్శన్‌గౌడ్‌కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ వినియోగదారుల ఉద్యమ నాయకునిగా రాష్ట్ర వినియోగదారుల హైకోర్టు జడ్జి జస్టిస్ మీనా రామనాథన్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, రాష్ట్ర వినియోగదారుల సంఘాల కమిటీచే సన్మానించారు. ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ బిర్లా సైన్స్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని న్విహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగదారుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## శ్రీరామ అక్షతలు ఒలవండి పునీతులు కండి

నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త



రాబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కొని సీతారాముల కళ్యాణానికి అవసరమయ్యే అక్షతలను ఒలవండి పునీతులు కాండీ అని అఖిలభారత హనుమాన్ భక్తి ప్రచారకులు గాదపాక రాములు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో సోమవారం 101 ప్యాకెట్ల కొత్త వడ్లను సీతారామచంద్రస్వామి తలంబ్రాలు తయారు చేసేందుకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ వడ్లను గోటితో ఒలసి తలంబ్రాలుగా తయారుచేసి భద్రాచల పుణ్యక్షేత్రంలో లోక కళ్యాణార్థం జరిగే శ్రీరామ నవమి సీతారామ కళ్యాణానికి ఉపయోగించే విధంగా అందించాలని ఆయన కోరారు. నాడు సీతారామచంద్రమూర్తి ధర్మాన్ని నాలుగు పాదాలుగా నడిపి ప్రజలకు సువరిపాలన అందించి దేవుడయ్యాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, నాగరాజుపల్లె గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, లింగారెడ్డి, సువర్ణ, ఆయా గ్రామాల రామభక్తులు, ఆయా దేవాలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలులో సీఎం రేవంత్ రెడ్డి మొండిచేయి

**-బిజెపి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్**

నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలను ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోట్ల ప్రతాప్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నెల్, మండల అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షకు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఆ హామీ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు వల్లే పార్వతలు, సుధాగాని ప్రమోద్, మురికి మనోహర్ పాల్గొన్నారు.

## స్మశానవాటికలో నీటి సౌకర్యాన్ని కల్పించాలి

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో ఉన్న హిందు స్మశాన వాటికలో నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హిందు స్మశాన వాటికలను పట్టించుకోని అధికారులు దహన సంస్కారాలు చేయడానికి వచ్చిన ప్రజలకు కనీసం నీటి వసతులు లేక ట్యాంకర్లతోని నీళ్లు తెప్పించుకునే పరిస్థితి 11 రోజులు నిర్వహించే కార్యక్రమంలో అస్తికలు దాచడానికి ప్లేస్, రక్షణ లేక చట్లకు పుట్టలకు కట్టడరంతో రాత్రి వేళల్లో ఆకతాయిలు మందు తాగుతూ రాళ్లతో ఆ యొక్క కుండలను పగలకొట్టడం జరుగుతుందని ఆస్తికలను రక్షణ లేకఅంత్యక్రిచేలయు చేసినటువంటి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి తగిన మౌళిక సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



పట్టణంలోని 18వ వార్డు వాస్తవ్యులు వావిళ్ల కళావతి మరణించగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధూకర్, 18వ వార్డు అధ్యక్షుడు గడ్డమీది తిరుమల్, ఉపాధ్యక్షుడు కొల్లూరి శ్రీహరి, వార్డు సభ్యులు గడ్డమీది సతీష్, కొల్లూరి రాము, వావిళ్ల మల్లయ్య, నాడెం ప్రదీప్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మామిడి తోట కాపు వేలం

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(అటానమస్) ఆవరణంలో గల మామిడి తోట ప్రస్తుత సంవత్సర కాపును వేలం వేయుటకు కమిటీచే నిర్ణయించబడినట్లు ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ ఒక ప్రకటణలో తెలిపారు. ఇట్టి వేలంలో పాల్గొనదలచిన వారు నేటి మధ్యాహ్నం(18-03) 2గంటలకు హాజరు కావాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9849343206 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## విద్యారంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యత

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త



దేశ రక్షణ, వైద్యంతో పాటు, విద్యారంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యతనిస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి స్కూల్‌ఆఫ్ రైసింగ్ ఇండియా ద్వారా మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల ఎంపికైంది. ఈ మేరకు బిజెపి నాయకులు సోమవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడం ఎంతో అవసరమన్నారు. ఈ పథకం ద్వారా ఐదు సంవత్సరాలలో కోటి రూపాయల నిధులతో మౌళిక వసతులు ఏర్పడుతాయన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

**-విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి....:** కాగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల సౌకర్యార్థం బిజెపి నాయకుడు వరజుల చంద్రశేఖర్ సహకారంతో గోగుల రాణాప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సమాగ్రిని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు దానరొప్పుల రాజశేఖర్, జిల్లా కౌన్సిల్‌మెంబర్ రంజిత్, నాయకులు, వనపర్తి మల్లయ్య, బిజెవైఎం కార్యదర్శి ఎర్ర రాజు, మామిడాల రమేష్, నవీన్, సాంబరాజు, లక్ష్మినరసయ్య, విజయ్ తదితరులు ఉన్నారు.

## నెక్కొండలో 5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నెక్కొండ మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు 5వ రోజు చేరుకున్నాయి. నిండు శాసనసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెపికప విస్మరించడం జరిగింది. అలాగే ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇయ్యాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. నోటిఫికేషన్లు ఉద్యోగ నియమాకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చెరుకు వెంకటాద్రి, మండల సహాయ కార్యదర్శి తడుగుల జనార్ధన్, కార్యకర్తలు, మైదం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

**పరిష్కరించిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**గైర్హాజరైనా అధికారులకు షోకాజ్ నోటీసులివ్వాలని ఆదేశాలు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు. చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్లట్టి రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డిఎం కు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం చేపట్టిన తనకు నీటి సౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీళ్లు తేవాల్సిన పరిస్థితి వచ్చిందని కావున తనకు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కి ఎండార్స్ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న అద్విక

*భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త*



ఉగాది పురస్కార అవార్డులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కళా రంగంలో చిన్నారి దాసరి అద్విక సోమవారం హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో కె ఎస్ డి చారిటబుల్ విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అకాడమీ వాళ్లు నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో ఈ అవార్డును దాసరి ఆధికకు అందజేసినారు ఆ కార్యక్రమంలో ఎస్. వి. ఆర్ వెంకటేష్ డాక్టర్ కోటేశ్వరమ్మ దైవజ్ఞశర్మ గోల్డ్ మెన్ సూర్య సినీ ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకున్నది. ఇలాంటి మంచి మంచి అవార్డ్స్ గెలుచుకోవడానికి కారణమైనటువంటి మాస్టర్ తూర్పాటి నానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భద్రాద్రి కి ధర్మారావుపేట గోటి కోటి తలంబ్రాలు

**ఆలయానికి అప్పగించిన ఉమామహేశ్వర సేవా సమితి సభ్యులు**

**మహా ప్రసాదానికి రెండు క్వింటాల బియ్యం అందజేత**

*గణపురం మార్చి 17 ప్రభాతవార్త*



ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఒలిచిన గోటి కోటి తలంబ్రాలను సోమవారం భద్రాచలం అధికారులకు అప్పగించారు. భద్రాచలం పురవీధుల్లో ఊరేగింపు అనంతరం స్వామి వారి గుడి చుట్టూ ప్రదక్షి ణలు చేసి గోటి తలంబ్రాలను ఆలయ అధికారి ఏఈఓ కు అందజేశారు. గోటి తలంబ్రాలతో పాటు శ్రీరామనవమికి మహా అన్నదాన ప్రసాదం కొసం రెండు క్వింటాళ్ల బియ్యం విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమం దాదాపు 100 మంది సేవకులుగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని శ్రీ ఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల దామోదర్ దేనికి రాజేందర్ కనికల శివకృష్ణ కురిమిళ్ళ తిరుపతి పనికెళ వసంత పోలు రాజమ్మ తదితర సేవ కమిటీ

## మైనింగ్ డిప్లమా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త*



సింగరేణిలో పనిచేస్తున్న మైనింగ్ డిప్లమా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ కార్యదర్శి పి రాజేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీఆర్ ఐదవ గనిలో సోమవారం యూనియన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి డిప్లమా చేసిన మైనింగ్ ఉద్యోగులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ మైనింగ్ డిప్లమా చేసిన ఉద్యోగులకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా గనుల్లో పనిచేస్తున్న మేనేజర్లు ఫీల్డ్ పరంగా ఓవర్ మెన్ లకు డిస్ట్రిక్ట్ డిప్లమా చేసినవారికి జూనియర్గా పరిగణించడం జరుగుతుందని అన్నారు . డిప్లమా వారిని కార్పొరేట్ లో సర్టిఫికెట్ పొందుటకు రెండు లక్షలు డిపాజిట్ చేయాలని యాజమాన్యం షరతులు విధిస్తుందని ఈ విషయమై త్వరలో యాజమాన్యంతో చర్చించి పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు. మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు పనిచేసే ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని భూపాలపల్లి ఏరియాలోని పలుగనులలో కనీసం టేబుల్స్ కుర్చీలు లేకుండా పనులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు . ఫిట్ సెక్రటరీ గట్టు రాజు, ఐ ఎన్ టి యు సి నాయకులు కొలిపాక నరసింహారావు, చంద్రశేఖర్, రాజేష్ ఠాకూర్, నవీన్, రామ్చందర్ ,అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా మాట్లాడింది రేవంత్ రెడ్డి

**కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి**

*గణపురం మార్చి 17 ప్రభాతవార్త*



మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని, ఈ సస్పెన్షన్ అక్రమం, అన్యాయం అని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు.. ఆయన మాట్లాడుతూ... సభ సంప్రదాయాలు ఎక్కడ కూడా ఉల్లంగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షి గా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని దళితులపట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చెశారు.

## జయశంకర్ వార్త



## సెంట్రల్ లైటింగ్ ని మరమ్మత్తు చేయించాలి

*భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి చెల్పూర్ నుండి భూపాలపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ గత కొన్ని రోజులుగా వెలగటం లేదని వెంటనే దానిని మరమ్మత్తు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణంలోని చికెన్ మటన్ షాపులను వెంటనే కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన షాపులకు తరలించాలని కోరారు. మెయిన్ రోడ్డుకు చికెన్ మటన్ షాపులు దుమ్ము ధూళితో విక్రాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలతో కూరగాయల మార్కెట్ లో చికెన్ మటన్ సెంటర్లకు పక్కా షాపులు కట్టించినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క షాపుకు కేటాయించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. నిరుపయోగంగా ఉన్న షాపులను వెంటనే చికెన్ మటన్ సెంటర్ లకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్, పసునూటి మహేష్, దొంతరబోయిన అజయ్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త*



గుండెపోటుతో అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ క్లాస్మేట్స్ రూ. 57500/ లు ఆర్థిక సాయం అందేజేశారు. ఘనపురం(ము) మండలం బుద్దారం గ్రామానికి చెందిన వి 5 స్టాఫ్ రిపోర్టర్( ములుగు జిల్లా) తొగరి శంకర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. దీనికై స్పందించిన ఆయన మిత్రులు బుద్ధారం గ్రామంలో మృతుని ఇంటికి వెళ్లి ఆయన భార్యా పిల్లలను, కుటుంబ సభ్యులను పరామర్శించి, శంకర్ కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చినా ఎల్లవేళలా తోడుంటామని హామీ ఇచ్చారు. రవిచంద్ర, రమేష్, దశరథం, రమేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## డాన్స్ కాంపిటేషన్లో నంది అవార్డు

*భూపాలపల్లి, మార్చి 17, ప్రభాతవార్త*




కెఎన్ డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా త్యాగరాయ గానసభ చిక్కడపల్లి లో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చర్ అకాడమీ జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు 2025 హాజరైన తల్లిదండ్రులు బొమ్మకంటి పవన్ కుమార్ మాధురి కూతురు బొమ్మకంటి హాన్విక (ప్రిన్సి) కి నంది అవార్డు ప్రధానం చేయడం జరిగింది. భూపాలపల్లి జిల్లా, మంజుర్ నగర్ ,హైటెక్ కాలనీ, డాన్స్ కాంపిటీషన్ లో నంది అవార్డు బొమ్మ కంటి హాన్విక కు ఇవ్వడం జరిగింది. డాక్టర్ ఎస్ వి ఆర్ వెంకటేష్, గాయకులు చైర్మన్ చేతుల మీదగా నంది అవార్డు అందుకోవడం జరిగింది. భూపాలపల్లి డ్యాన్స్ మాస్టర్ కళ్యాణ్, ఖుషి మాస్టర్ చేతుల మీదగా అవార్డును అందుకున్నారు.

మహబూబాబాద్ వార్త



# అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలి

## -సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

మహబూబాబాద్ టౌన్,మార్చి17,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి టీచర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెస్త సంపూర్ణ, దార స్నేహబిందులు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట 48గంటల మహాధర్నా, వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి,



ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేక వినతిపత్రాలు ఇచ్చిన ఎవరు స్పందించడం లేదన్నారు. గత ఎన్నికల ముందు అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ నూతన జాతీయ విద్యా విధానం అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేసే విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఐసిడిఎస్‌లకు బడ్జెట్ పెంచి అన్ని సౌకర్యాలు కల్పించి అంగన్వాడిలనే నర్సరీ కేంద్రాలుగా మార్చాలన్నారు. రిటైర్‌మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి, మెనూ చార్జీలు పెంచాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగన్న, రాజమౌళి, తిరుపతమ్మ, స్వరూప, నీల, లలిత, ధనలక్ష్మి, మంగ, శైలజ, ఉమ, వీరలక్ష్మి, జ్యోతి, పద్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యూనివర్సిటిల్లో కేంద్ర పెత్తనం ఏంటి

## -పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవెందర్

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి17,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటిలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఎంటని, నూతన జాతీయ విద్యావిధానం పెరుతో బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేసేలా బిజెపి వ్యవహరిస్తుందని దీన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. ఈ నెల 20న శాతవాహన యూనివర్సిటి, 26న పాలమూరు యూనివర్సిటి, 27న ఉస్మానియా యూనివర్సిటిల్లో జరిగే రాష్ట్ర సదస్సులను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సంబందిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రభుత్వ యూనివర్సిటిల అభివృద్ధికి యుజిసి ఇచ్చే గ్రాంట్స్ 80శాతానికి పైగా తగ్గించిందని, ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిఫ్ స్కాలర్‌షిప్‌లను అందించకుండా బడ్జెట్‌లో కోత విదించిందన్నారు. పేద, దళిత గిరిజన వర్గాల విద్యార్థులను యూనివర్సిటీలోకి రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు నవీన్, సాగర్, విక్రమ్, సందీప్, ప్రవీణ్, శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన శివాలయానికి శంకుస్థాపన

మరిపెడ,మార్చి17,ప్రభాతవార్త: మండలం లోని బుర్హాన్‌పురం గ్రామంలో సోమవారం ఉదయం



నూతన శివాలయానికి శంకుస్థాపన చేశారు. బుర్హాన్‌పురంలో ప్రజలకు శుభ పరిణామాలు జరుగాలని, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ప్రధాన అర్చకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భర్తీలను వెంటనే నిలిపివేయాలి

మరిపెడ,మార్చి17,ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్-1, 2, 3, హాస్టల్ వెల్ఫేర్, ఎక్స్‌టెన్షన్ ఆఫిసర్ ఉద్యోగ భర్తీలను వాయిదా వేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం రిలే నిరాహార దీక్షలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేసి, మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేసేంత వరకు ఎమ్మార్పిఎస్ ఉద్యమం ఆగదన్నారు. ఐనాల వెంకన్న, వీరబాబు, వెంకటేష్, రంగన్న, వెంకన్న, నాగరాజు, సైదులు, వెంకన్న, వెంకన్న, బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల భయంతో విద్యార్థి ఆత్మహత్య

బయ్యారం,మార్చి17,ప్రభాతవార్త:



పరీక్షల భయంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం బయ్యారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కాకతీయ నగర్ కాలనీలో అజ్మీర (సాయి)మహేష్ (18) సిద్దపేట జిల్లాలోని ఒక కళాశాలలో ఫిజియోథెరపి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హోలి పండుగకు ఇంటికి వచ్చి తిరిగి కళాశాలకు వెళ్లడం ఇష్టంలేక సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి అజ్మీర అనంతరాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో పిల్లలు చదువుపట్ల తీవ్ర ఒత్తిడికి లోనై తనువు చాలిస్తున్న ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. చదువుల పట్ల విద్యార్థులను తల్లిదండ్రులు ఒత్తిడికి గురిచేయవద్దని ఎస్సై సూచించారు.

# ఆన్‌లైన్‌లో నగదు మోసపోయినట్లు కేసునమోదు

గార్ల, మార్చి17 ప్రభాతవార్త: ఆన్‌లైన్ చాట్‌లో పరిచయమైన అమ్మాయి ద్వారా నగదు మోసపోయినట్లు ఓవ్యక్తి సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలో జూనియర్‌లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న కురవిమండలం, మోదుగులగూడెం గ్రామానికి చెందిన గాడిపల్లి అజయ్ గత జనవరినెల 22న స్నాప్‌చాట్‌లో స్పందన అనే అమ్మాయి పరిచయమై కొద్దిరోజులుగా చాటింగ్ చేసింది. కిరాయి చెల్లించాలని 400రూ.లు తక్కువ ఉన్నాయని ఫోన్‌చేయగా ఫోన్‌పే చేయడం, మరల మినిమమ్ బ్యాలెన్స్ 2000రూ.లు ఉండాలని చెపి తనఅన్న శివ అకౌంట్‌కు పంపాలని, తిరిగి పంపిస్తానని అమ్మాయి నమ్మించగా పంపించడం జరిగిందని పెర్కొన్నారు. ఈక్రమంలో పలుమార్లు తన అకౌంట్ నుండి అకౌంట్‌కు, కొంత డబ్బులు క్యూఆర్‌కోడ్ ద్వారా అలా తన రెండు అకౌంట్‌ల నుండి 3,37,000 రూపాయలను బదిలీ చేయడం జరిగిందని, తదుపరి ఫోన్‌స్వీచ్‌ఆఫ్ రావడంతో నగదు మోసపోయానని గమనించి 1930 నంబర్‌కు కాల్‌చేసినట్లు ధరఖాస్తులో పెర్కొంటు అజయ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తునట్లు ఎస్సై పెర్కొన్నారు.

# పది పరీక్షలకు అన్ని సౌకర్యాలు పూర్తి చేయాలి

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త పది పరీక్షలకు ఎలాంటి ఆటంకం లేకుండా అన్ని పరీక్షలను పూర్తి చేయాలని మండల విద్యాధికారి కొర్ర సారయ్య తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 12.30గంటల వరకు నర్సంపేటలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని రకాల జాగ్రత్తలు, సౌకర్యాలు తీసుకోవాలని, బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ ఉన్నత పాఠశాల, గీతాంజలి ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, సోషల్, వెల్ఫేర్ ఉన్నత పాఠశాల, విస్‌డమ్ పాఠశాలలో ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో పేర్కొన్నారు.

# ఎస్సారెస్పి వారబందిని సద్వినియోగం చేసుకోవాలి

## -తహశీల్దారు భగవాన్‌రెడ్డి

మహబూబాబాద్ బ్యూరో,మార్చి17,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండల పరిధిలో ఎస్ఆర్ఎస్‌పి కాలువ వారబంది విధానం నడుస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ తహశీల్దారు భగవాన్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి వి.ఎస్ లక్ష్మిపురం కొత్తచెరువు కట్టతో పాటు ఆయా గ్రామాల్లో పంట కాలువలను పరిశీలించారు. సాగునీటి సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకోస్తే అధికారులను అప్రమత్తం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. ఈ మేరకు ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# మిర్చి పంటను కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేయాలి

మరిపెడ,మార్చి17,ప్రభాతవార్త:



ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు కనీస మద్ధతు ధర 28వేలు చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్చి రైతులు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంట పండిస్తే కనీస మద్ధతు ధర లేకపోవడంతో వారు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అప్పులబాదలు తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చిరైతులకు మద్ధతు ఇచ్చి ఆదుకోవాలని, అదేవిధంగా ఎస్సారెస్పి కాలువల ద్వారా పంట పొలాలకు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అబ్దుల్ రషీద్, అంజి, నారాయణ, భద్రు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

కురవి,మార్చి17,ప్రభాతవార్త: డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు మండలంలోని రేకులతండా పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో భాగంగా సుమారు 5లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దయ్యాల శ్రీధర్, లాలునాయక్, నరేష్, చందులాల్, నాయకులు పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

# తడిలేక ఎండుతున్న పొలాలు

## ఎండిన పంటలో గొర్రెలను మేపుతున్న రైతులు

తొర్రూరు,మార్చి 17,ప్రభాతవార్త



నీళ్లు లేక రైతుల వరి పొలాలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలని రైతులు గడీల సాయిలు,చిర్ర బోయిన రాములమూర్తి,చిర్ర బోయిన కృష్ణమూర్తి,బర్ల యాకన్నలు అన్నారు.సోమవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో వారు మాట్లాడుతూ గత ఐదు,ఆరు సంవత్సరాల నుండి ఆకేరు వాగులో నీరు ఉండడంతో వాగు పక్కన ఉన్న మేము ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గతంలో మాదిరిగానే ఎస్సారెస్పీ జలాలు వస్తాయనే ఆశతో తమకు ఉన్న ఐదు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాల కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేసాం ఈక్రమంలో గత కొన్ని రోజులుగా ఎండలు ఎక్కువ అవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు,బావులలో నీటి ఊటలు తగ్గిపోవడంతో కౌలుకు తీసుకున్న మూడు ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందని దీంతో 75 వేల రూపాయలు పంట పెట్టుబడి నష్టపోయామని వాపోయారు ఎండిన పంటను వృధాగా పోనివ్వకుండా గొర్రెలను,మేకలను మేపడం జరుగుతుందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పాలకులు,ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ఎస్సారెస్పీ జలాలు ఆకేరు వాగులోకి వచ్చే విధంగా కృషి చేసి పొట్ట దశలో ఉన్న వరిని కాపాడి పక్క రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు.

## అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తడం పట్ల హర్షం

నెల్లికుదురు,మార్చి 17, ప్రభాతవార్త



గత వర్షా కాలంలో కురిసిన అతిభారీ వర్షాలకు మండలంలోని రాజులకొత్తపల్లి,రావిరాల గ్రామాల చెరువులు తెగడం అందిరికి తెలిసిన విషయమే.కాగ ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అసెంబ్లీ వేదిక సాక్షిగా సమస్యలను లేవనెత్తి వచ్చే వర్షాకాలంలోపు రైతుల పంటలకు ఇబ్బందులు కలుగకుండా పనులు పూర్తి చేసెందుకు చర్యలు తీసుకోవాలని సూచించి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం పట్ల ఎమ్మెల్యే పట్టుదలకు కృతజ్ఞతలు తెలియచేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రేస్ పార్టీ మండల యువజన నాయకులు గడ్డిమీది వేణు తెలిపారు.

## నేటి బాలురే రేపటి బావి భారత పౌరులు

నెల్లికుదురు,మార్చి 17, ప్రభాతవార్త



నేటి బాలురే రేపటి బావి భారత పౌరులని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు, విద్యార్థులు విద్యతోపాటు విజ్ఞానం,శాస్త్రీయ పరిజ్ఞానం, ఆటలు,కళల్లో రాణించి జీవితంలో ఓ లక్ష్యం చేరుకోవాలని స్థానిక ఎంఈఓ రాందాస్ అన్నారు.కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో సోమవారం ఘనంగా వార్షిక దినోత్సవం (అన్యువల్ డే) వేడుకను పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు.అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్సై,ఎంఈఓ చేతులు మీదుగా బహుమతులను అందచేశారు.కాగ పాఠశాలల్లో నిర్వహించిన పలు పోటీల్లో ఎక్కువ స్థానాల్లో గెలుపొందిన ప్రతిభను వెలువర్చిన 8వ తరగతి విద్యార్థి సింగరం దీక్షిత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి ద్వారానే రోడ్డు వేయాలి

చిన్నగూడూరు,మార్చి17,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ప్రధాన రహదారిని ఆర్ అండ్ బి ద్వారానే రోడ్డు వేయాలని బిజెపి పార్టీ కౌన్సిల్ సభ్యులు గుగులోతు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో ప్రధాన రహదారి ఆర్ అండ్ బి 18ఫీట్ల వెడల్పుతో రోడ్డు వేయాలన్నారు.దాశరథి సెంటర్ నుండి ఎస్సి కాలనీ వరకు రోడ్డు వేయ్యాలనేది మండల ప్రజల ప్రధాన కోరిక అన్నారు.ఈ రోడ్డుపై ఇప్పుడున్న ఎన్ఆర్‌జిఎస్ నిధులతో సిసి రోడ్డు పోయడం విడ్డూరం అన్నారు.చిన్నగూడూరు గ్రామంగా ఉన్నప్పుడు ఎలా ఉందో మండలంగా మారిన తర్వాత కూడా అదే రీతిలో రోడ్డు ఉన్నాయని మండలం అయ్యాక కూడా రోడ్డు ఇదేరీతిలో ఉండడం విడ్డురంగా ఉందని ఆరోపించారు.

## నూతన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



నర్సంపేటకు చెందిన వ్యాపారి గోనెల రవీందర్ వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నర్సంపేట సిటిజన్ ఫోరం బాధ్యులు డా.పెండెం భాస్కర్, చెరుకుపల్లి గోపాలరెడ్డి, కోడెం శ్రీధర్, కోదాటి గోపాలకృష్ణ, జీజుల సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, గుంటి కిషన్ తదితరుల ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కార్గో సేవల ద్వారా భద్రాద్రి సీతారామకళ్యాణ తలంబ్రాలు పొందండి

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



టిజిఎస్ ఆర్టీసి నర్సంపేట డిపో లాజిస్టిక్ కార్గో సేవల ద్వారా శ్రీభద్రాద్రి రాముల వారి తలంబ్రాలను పొందవచ్చని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిగ్యూటీవ్ నరేందర్, కార్గొ ఏజెంట్ వద్ద 151 రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటివద్దకు కార్గొ ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. అదనపు సమాచారం కోసం 9154298763, 9704991357 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## కస్తూర్భా గురుకులంలో వైద్య పరీక్షలు

నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త



అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలో పెద్ద కొర్పోల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో సోమవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్యాధికారి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో 104 మంది విద్యార్థులను పరీక్షించగా అవసరమైన 46 మందికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు.పౌష్టికాహారం తీసకుంటూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల స్పెషల్ ఆఫీసర్ బి రజిత, సూపర్వైజర్ రమాదేవి, ఏఎన్ఎం కరుణ, ఆశ కార్యకర్త జ్యోతి, ఉపాధ్యాయినీలు సరిత, విజయశ్రీ, లక్ష్మి, అనిత, భార్గవి, గౌతమి, శోభ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌నాయక్ తండలో చేతిపంపు ప్రారంభం

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త



మండలంలోని కాల్‌నాయక్ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన చేతి పంపును సంస్థ బాధ్యులు సోమవారం ప్రారంభించారు. తండాలో మంచినీటి ఎద్దడి నివారణకు గాను ఎంజెల్ హోస్ట్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఇటీవలే చేతిని పంపును నిర్మించారు.ఈ మేరకు చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని చేతిని పంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వచ్చేరోజుల్లో పేద ప్రజల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. మెరుగు కుమారస్వామి, లావుద్య తిరుపతి, ఆంగోతు గోవిందు, గుల్లపెల్లి రమేష్, దొమ్మటి కార్తీక్, ఉదయ్‌కుమార్, శివ, నవీన్, మణికంఠ, రాకేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుచేసిన ప్రతి ఎకరాకు నీరందిస్తాం : తహశీల్దార్

నర్సింహులపేట,మార్చి 17, ప్రభాతవార్త



యాసంగి పంటలో సాగుచేసిన రైతుల పంటల పొలాలు ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్థానిక తహశీల్దార్ నాగరాజు అన్నారు.సోమవారం యాసంగి పంట కాలంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కాలువల పక్కన సాగు చేసిన వరిపంటలను వ్యవసాయ,రెవిన్యు శాఖల ఆధ్వర్యంలో పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ...వరి,మొక్కజొన్న పంటలు చివరి దశలో ఉన్నందున రైతులు మండలంలోని ఉన్నటువంటి అన్ని నీటివనరులను ఉపయోగించుకోవాలని,కాలువల ద్వారా వారం రోజులుగా నీరు అందుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్,ఏఈఓ బాబు,రైతులు సోమలింగం,మధు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి,మార్చి 17, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ విభాగం నాయకులు చీదురు రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,మహబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సోమవారం మృతుని ఇంటికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడంతోపాటు మృతుని కుటుంబానికి 50కేజీ బియ్యాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మెన్ నీలం దుర్గేష్,బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,పింగిళి శ్రీనివాస్,గుజ్జునూరి వెంకన్న,పప్పుల వెంకన్న,రాజాలు,బొల్లు కొంరయ్య,గుండెబోయిన కుమార్,దార్ల బాస్కర్,కొమ్మనబోయిన మహేందర్,లింగన్న,మనోజు,హరీష్,రాములు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణాలకు ఇసుక ఉచితంగా ఇవ్వాలి

*గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త*

అన్ని రకాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేయాలని మండల తాపీ సంఘం అధ్యక్షుడు చెల్పూరి శ్రీశైలం విజ్ఞప్తి చేసారు. స్థానిక ఆ సంఘ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇసుకపై ఆంక్షలు విధించడం వల్ల ఏర్పడిన కొరత కారణంగా ఒక్కసారిగా ధరలు పెరిగాయని, దీంతో గృహ నిర్మాణాలకు పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణరంగ కార్మికులు ఉపాధి కరవై పట్టణాలకు వలస పోతున్నారన్నారు. ఇది ఇలాగే కొనసాగితే కార్మికులకు ఉపవాసాలు తప్పవన్నారు. ఇసుకను ఫ్రీగా ఇవ్వాలని, వెల్ఫేర్‌బోర్డులో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్లతో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిడబ్ల్యుఎఫ్ఐ, సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 20న తలపెట్టిన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఈ



సందర్భంగా ఆవిష్కరించారు. కార్మికులు పెద్దెత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎండి అంకూస్, సట్ల వెంకన్న, లక్ష్మీనారాయణ, యాకుబ్, నాంపెల్లి వెంకన్న, దయ్యాల ఉపేందర్, జాని, రత్నం, బాబు, రమేష్ పాల్గొన్నారు.

## అసెంబ్లీలో భీమునిపాదం ప్రస్తావన

*గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త*



మండలంలోని భీమునిపాదం జలపాత ప్రాంతానికి సంబంధించి సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావనకొచ్చింది. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అసెంబ్లీలో మాట్లాడిన సందర్భంగా భీమునిపాదం ప్రాంత అభివృద్ధి గురించి ప్రభుత్వ ధృష్టికి తెచ్చారు. ప్రముఖ సందర్శన ప్రాంతంగా పేరుపొందిన భీమునిపాద జలపాంతం ప్రాంతానికి వివిధ జిల్లాల నుండి సందర్శకులు వస్తున్నారని, జూన్ మాసం నుండి నవంబర్ వరకు సందర్శకుల తాకిడి కొనసాగుతున్న క్రమంలో ఆ ప్రాంతాన్ని మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా అభివృద్ధి పరచాలని ఆయన అసెంబ్లీలో విజ్ఞప్తి చేసారు. భీమునిపాదం ప్రాంతానికి వెళ్లేందుకు ఇటు గూడూరు నుండి లైన్‌తండా మీదుగా, అదేవిధంగా అటు జాతీయ రహదారిపై ఉన్న భూపతిపేట నుండి భీమునిపాదం వరకు ఉన్న కనెక్టివిటీ రోడ్డును అభివృద్ధి పరచాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తితో ప్రభుత్వం భీమునిపాదం అభివృద్ధిపై ధృష్టి సారించే అకకాశం ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఎర్రగట్టు జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*హసన్ పర్తి, మార్చి 17, ప్రభాతవార్త.*

ఎర్రగట్టు గుట్ట శ్రీ శ్రీ శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు సోమవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించాడు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు, కార్యనిర్వహణ అధికారి వెంకట్రావు, ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటస్వామి తన కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేకర్ రావు, మాజీ కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, వీసం సురేందర్ రెడ్డి,మార్క రాజు, చిర్ర రాము, సంతోష్, గడ్డం అరుణ్, వరుణ్, సుమంత్ తో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్ దరఖాస్తు చివరి తేది ఈనెల 20 వరకు పొడిగింపు

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చి 17*

:తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష2025 నోటిఫికేషన్ మరియు తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లల్లో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకుగల ఖాళీ సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష2025 చివరి తేదీ మార్చి 20 వరకు పొడిగించినట్లు డైరెక్టర్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

*కేసముద్రం, మార్చి 17, ప్రభాతవార్త*



ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండలంలోని తాళ్లపూసపల్లి హైస్కూల్ హెచ్ఎం కోట కనకయ్య కోరారు. ఆ పాఠశాలలో సోమవారం ఎస్ఎస్‌సి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు ఈ వీడ్కోలు నిర్వహించారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామానికి చెందిన వల్లపోతుల లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్కేల్స్, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, నరేష్‌కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, జావేదుల్లాబేగ్, భార్గవి, ఫహీమ్, వీరస్వామి, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దాస్యం

*హసన్ పర్తి, మార్చి 17, ప్రభాతవార్త*

.హసన్ పర్తి, భీమారం గ్రామాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం, పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నాడు. వెంకటేశ్వర స్వామి, తన ఉన్నతకి దైవ బలాన్ని సమకూర్చి, ఆయురారోగ్యాలను కాపాడినాడని ఎంతో నమ్మకం కలిగిన వ్యక్తినని గుర్తు చేసుకున్నాడు. శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడిగా గుర్తింపబడడం, ప్రతి సంవత్సరం తూచా తప్పకుండా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపాడు. వినయ భాస్కర్ వెంట ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటస్వామి, స్థానిక టిఆర్ఎస్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, నరెడ్ల శ్రీధర్, నాగారం రఘు తదితరులు ఉన్నారు.

## డాన్స్ పోటీలలో “ నంది “ అవార్డు గెలుచుకున్న హాన్విక.

*శాయంపేట,మార్చి 17 ( ప్రభాతవార్త)*




శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి హాన్విక ఇటీవల జరిగిన డ్యాన్స్ పోటీలలో పాల్గొని నంది అవార్డు గెలుచుకుంది. వివరాల్లోకి వెళితే.. కెఎన్డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో కార్యక్రమం నిర్వహించారు. విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చర్ అకాడమీ జాతీయస్థాయి ఉగాది పురస్కారాలలో (2025) గట్లకానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి పవన్ కుమార్ మాధురి కుమార్తె హన్విక (ప్రిన్సి) డాక్టర్ ఎస్వీఆర్ వెంకటేష్, డాన్స్ మాస్టర్ కళ్యాణ్, ఖుషి మాస్టర్ల చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు.




## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగి మృతి

*గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త*



మండలంలోని బొద్దుగొండ-గండితండా మధ్యలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రవ వాదంలో విద్యుత్ ఉద్యోగి ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని భూపతిపేట సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్ (ఆర్టిజన్)గా విధులు నిర్వహిస్తున్న తండ యాకస్వామి (38) ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన క్రమంలో ఆయన అక్కడిక్కడే మృతి చెందాడు. తొర్రూరు మండలం పోలేపల్లికి చెందిన యాకస్వామి ఉద్యోగరీత్యా గూడూరులోని పోలీస్‌స్టేషన్‌రోడ్డులోని ఒక ఇంట్లో అద్దెకుంటున్నాడు. కాగా ఈనెల 16న తొర్రూరు ప్రాంతంలో జరిగిన ఓ శుభకార్యానికి భార్యాపిల్లలతో కలిసి వెళ్లాడు. తిరిగి సోమవారం సాయంత్రం ఒక్కడే తన ద్విచక్రవాహనంపై గూడూరుకు తిరిగివస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సంఘటనలో ఆయన తల ఛిద్రం కావడంతో మృతి చెందాడు. సమాచారం అందుకన్న సిఐ సూర్యప్రకాష్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. కాగా యాకస్వామి మృతదేహాన్ని అదేరోజు రాత్రి మహబూబాబాద్ మార్చురికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని సిఐ తెలిపారు. మృతుడికి భార్య సంధ్య, దినకర్, దీక్షిత అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కుంగ్‌ఫూలో బేతంచర్ల విద్యార్థుల ప్రతిభ

*గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త*




మండలంలోని మచ్చర్ల శివారు బేతంచర్ల గిరిజన సంక్షేమ ప్రాథమికపాఠశాల విద్యార్థులు కుంగ్‌ఫూలో తమ ప్రతిభను ప్రదర్శించి బంగారు, వెండి పతకాలు సాధించారు. ఆ పాఠశాల హెచ్ఎం ముయ్యబోయిన వెంకన్న తన స్వంత డబ్బు వెచ్చించి స్వచ్ఛందంగా పాఠశాల విద్యార్థులకు కుంగ్‌ఫూ నేర్పిస్తున్నారు. కాగా ఈనెల 16న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి తైక్వాండో కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులో నలుగురు బంగారు పతకాలు, ఇద్దరు వెండి పతకాలు సాధించినట్లు హెచ్ఎం వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి, కుంగ్‌ఫూ మాస్టర్ పెనుక ప్రభాకర్, సంజీవ పాల్గొన్నారు.

## జెఎసి అధ్యక్షుడిగా చెడుపల్లి ఎలేందర్

*కేసముద్రం, మార్చి 17, ప్రభాతవార్త*

ఎస్‌సి వర్గీకరణ జెఎసి మండల అధ్యక్షుడిగా స్థానికుడు చెడుపల్లి ఎలేందర్ నియామకమయ్యారు. ఈమేరకు జెఎసి జిల్లా అధ్యక్షుడు పందుల సారయ్య సోమవారం ఆయనకు నియామకపత్రం అందజేసారు. కాగా తన నియామకానికి సహకరించిన సంఘ రాష్ట్ర, జిల్లా భాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# "పది" పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**- విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఉపాధ్యాయులు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులను పరీక్షలలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, పరీక్షలు అయిపోయేంత వరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈనెల 21నుండి ఏప్రిల్4 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరెట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈమీటింగ్ ద్వారా ఉపాధ్యాయులు పరీక్షా సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ ఏ అంశాలలో విద్యార్థులను సన్నద్ధం చేయాలని కలెక్టర్



తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు ప్రతీవిద్యార్థి హాజరయ్యేలాగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. పరీక్షలు అంటే భయం లేకుండా విద్యార్థులు అన్నిపరీక్షలను రాసే విధంగా చూసుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యంపైన కూడా తగిన శ్రద్ధ వహించాలని తగినంత వ్యాయామం, మంచి పోషకాహారం, నిద్రకూడా తగినంత ఉండేవిధంగా జాగ్రత్త పడాలని సూచించారు. పరీక్షలకు వెళ్లబోయే చివరివారం రోజులలో కొత్త విషయాలు చదవకుండా చదివిన విషయాలని మళ్ళీ మళ్ళీ పునఃశ్చరణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరు అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్‌లు, పేరెంట్స్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతీమండలం నుండి టాప్‌స్కోర్ సాధించిన విద్యార్థికి అలాగే జిల్లాటాపర్‌కు సైకిల్‌ను బహుమానంగా ఇస్తామన్నారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రివార్డులు, బహుమానాలు ఉంటాయని తెలియజేశారు. 100శాతం సాధించిన పాఠశాలలకు కూడా ప్రత్యేక అవార్డులు ప్రకటిస్తామని కలెక్టర్ సూచించారు. మీటింగ్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిఈఓ రమేష్, ఏసీజీ రవికుమార్, జీసీడీవో గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణి

**-డియంహెచ్‌వో మురళిధర్**

*మహబూబాబాద్,మార్చి17,ప్రభాతవార్త:*

గత నెలలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫిబ్రవరి 17 నుండి 28వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో నిపుణులైన కంటి వైద్యులచే కంటి పరీక్షలు చేయింగా అవసరం ఉన్న వారికి సోమవారం కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిచూపు పరీక్షలను విద్యార్థులకు నిర్వహించగా అందులో 633మంది విద్యార్థులకు సూక్ష్మంగా కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించి వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడతగా 274మంది విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మినారాయణ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ నర్సయ్య, నోడల్ అధికారి డాక్టర్ కుమార్, సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ రమ్యలత, ఫార్మాసిస్ట్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎం లావణ్య పాల్గొన్నారు.




## మా జీపీని తరలించొద్దు

**అడ్డుకున్న తండా వాసులు**

**నెలకొన్న ఉద్రిక్తత వాతావరణం**

**పోలీసుల రంగ ప్రవేశం**

**కార్యాలయ మార్పును**

**విరమించుకున్న పంచాయతీ అధికారులు**

*నర్సింహులపేట,ప్రభాతవార్త*

మా జీపీని మా తండాలోనే ఉంచాలని మరో తండాకు తరలించొద్దని తండా వాసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి సద్దుమణిగిన సంఘటన మండలంలోని గోల్ తండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించే ప్రక్రియలో భాగంగా నర్సింహులపేట మండలంలోని గోల్ తండా, బోడ్యాతండాలను కలిపి బోడ్యాతండాను ప్రత్యేక జిపిగా గుర్తించి ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యాలయం లేకపోవడంతో తాత్కాలికంగా గోల్ తండాలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని ఒక గదిలో పంచాయతీ విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలి కాలంలో బోడ్కతండాలో జీపీ నూతన కార్యాలయం నిర్మించారు. గోల్ తండాలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తరలిస్తుండగా గోల్ తండాకు చెందిన తండావాసులు మా జీపిని తరలించవద్దని మా తండలోనే ఉంచాలని అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి శాంతింపజేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో పంచాయతీ అధికారులు విరమించుకున్నారు.

## బిసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**రాజీవ్ యువ వికాస పథకం కు ఆన్లైన్ దరఖాస్తులు**

*భూపాలపల్లి రూరల్ , మార్చి 17, ప్రభాతవార్త :*

జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగయువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించింది. ఈ పథకం క్రింద బి.సి. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాది పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినది. కావున అర్హత మరియు ఆసక్తి కలవారు ఓబి ఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హతా ప్రమాణాలు, పథకాలుమరియు ఇతర వివరములు టి జి ఓ బి బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ నందు పొందుపరచబడినవి. ఈ నమోదు ప్రక్రియ తేది: 17.03.2025 నుండి 05.04.2025 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ జిల్లావెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జయశంకర్ భూపాలపల్లి నందు సంప్రందించగలరని టి. శైలజ, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు.

## నిధులు చెల్లించకుండా ఉన్న గోరికొత్తపల్లి టీజిబి మేనేజర్ పై కలెక్టర్ అగ్రహం...!?

**లబ్దిదారుల ఖాతాలు హోల్డ్‌లో**

**పెట్టె అధికారం ఎవరిచ్చారు...!**

**చెల్లింపులపై తమకు సమగ్ర**

**సమాచారం ఇవ్వాలి..**

**జాప్యం జరిగితే కఠిన**

**చర్యలు తప్పవు...**

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు భరోసా వంటి నిధులు చెల్లింపు చేయకుండా



ఎందుకు హోల్డ్ పెట్టారు, హోల్డ్ పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు? మీపై పిర్యాదు చేస్తాను అంటూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘోరి కొత్తపల్లి తెలంగాణ బ్యాంక్ మేనేజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఘోరి కొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, మున్ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్ కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

## నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడండి

**నగర మేయర్ శ్రీమతి**

**గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి ఫిల్టర్ బెడ్**

**ఈ ఎస్ ఎల్ ఆర్ లపరిశీలన**

**నీటి సరఫరా తీరును**

**అడుగుతెలుసుకున్న**

**మేయర్ కమిషనర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపురి సోమిడి లో గల ఈ ఎస్ ఎల్ ఆర్ ల ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు



సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ లు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా తీరు శుద్దీకరణ విధానం ను అడిగి తెలుసుకొని ఫిల్టర్ బెడ్ నుండి ఎన్ని ప్రాంతాలకు నీరు సరఫరా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి జంక్షన్ కు చేరుకొని జంక్షన్ విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి ఎన్ జీ ఓస్ కాలనీ వైపు ప్రజల సౌకర్యార్థం రోడ్ కు అడ్డం గా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపురి లోని ఈ ఎస్ ఎల్ ఆర్ లను సందర్శించి స్థానిక కార్పొరేటర్ ను నీటి సరఫరా తీరు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బల్దియా కాకుండా ఇతర డిపార్ట్మెంట్ వారు అభివృద్ధి పనులు చేపట్టే క్రమం లో బల్దియా నుండి ఎన్ ఓ సి పొందిన తర్వాతే పనులు చేపట్టేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం సోమిడి రోడ్డులో వాటర్ సప్లై సరఫరా తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ విజయ శ్రీ రజాలే ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు మహిందర్ మాధవి లత డి ఈ లు సారంగం కార్తీక్ రెడ్డి ఏ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు.